సాక్షి 24|7

మంచిర్యాల

ఆదివారం 27-8-2017



ఫండే - 7,8,9,10లో

- వేరే వ్యక్తి ఆధార్ నెంబర్
- మంచిర్యాలలోని 324 సర్వే నెంబర్‌లో అన్నీ అక్రమాలే!
- వెలుగుచూస్తున్న రెవెన్యూశాఖ లీలలు
- 94/అ లోని లక్ష్మణ్‌రావుకు చెందిన 7 గుంటలకు కూడా ఇదే ఆధార్ నెంబర్
- 2012 మార్చి 12న 57.04 ఎకరాలు, మే 31న 7 గుంటలను వెబ్ రికార్డుల్లోకి ఎక్కించిన అధికారులు
- నంనూరుకు చెందిన నడిపెల్లి లక్ష్మీకాంతరావు ఆధార్‌తో లింక్
- 2003లో చనిపోయిన నడిపెల్లి లక్ష్మణ్‌రావు.. 'ఆధార్' అమలులోకి వచ్చిందే 2010 తరువాత
- తనకు సంబంధం లేదని 'సాక్షి'కి వివరణ ఇచ్చిన నడిపెల్లి లక్ష్మీకాంతరావు

57.04 ఎకరాలు @

ఆధార్

808578011466



ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రి నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 808578011466 ఆధార్ నెంబర్ లింక్‌తో 324 అ, 94/అ సర్వే నెంబర్లలో భూమి ఉన్నట్లు చూపే 'మా భూమి' రికార్డు

సాక్షి, మంచిర్యాల: మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్‌రావు తండ్రి లక్ష్మణ్‌రావు పేరు మీద రెవెన్యూ వెబ్ రికార్డుల్లోకి ఎక్కిన 57.04 ఎకరాల భూ వివాదంలో తవ్విన కొద్దీ కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. 2003 ఆగస్టు 7న మరణించిన నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరును 2012 మార్చి 12న

- మిగతా 2లో

పునర్విభజన..!

- డీపీవోలతో సమావేశమైన పీఆర్ డిప్యూటీ కమిషనర్
- రీఆర్గనైజేషన్‌కు సలహాలు, సూచనల స్వీకరణ
- ఉమ్మడి జిల్లాలో 866 పంచాయతీలు, 580 క్లస్టర్లు
- పునర్విభజన జరిగితే 1069కి చేరనున్న పంచాయతీలు
- రెట్టింపు కానున్న క్లస్టర్లు

- వివరాలు 2లో

మాటల యుద్ధం..

- 'కాళేశ్వరం ప్రాజెక్టు' ప్రజాభిప్రాయ సేకరణకు పోలీసుల భారీ బందోబస్తు
- అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం
- టీఆర్ఎస్ సభనా...: కాంగ్రెస్
- చట్టవిరుద్ధంగా ప్రాజెక్టు : సీపీఐ
- పనులు ప్రారంభించాక ప్రజాభిప్రాయ సేకరణా...: టీడీపీ
- రైతు సంక్షేమమే లక్ష్యం : టీఆర్ఎస్
- గోదావరి పరీవాహక ప్రాంతాలకు నీరందించాలి : రైతు సంఘాలు

16లో



పాల్గొన్న రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు

57.04 ఎకరాలు @ ఆధార్ 808578011466

1358	94/అ	0.0700	0.0000	0.0700	పట్టా	7.00	మెట్ట	unknown	0.0000	302	నడిపెల్లి లక్మణ రావు (అ)	నడిపెల్లి లక్మణ రావు (అ)	0.0700	స్వంతము	31/05/2012	14.96.129.82	

▶మొదటిపేజీ తరువాయి

వెబ్ రికార్డుల్లోకి ఎక్కించినట్లు రికార్డుల్లో ఉండగా, ఈ ప్రక్రియలో ఆయన పేరుకు సారూప్యత గల మరో వ్యక్తికి చెందిన ఆధార్‌కార్డును కూడా ఇందుకోసం వినియోగించుకోవడం కొత్త మలుపు. మంచిర్యాల మండలం నంనూరుకు చెందిన నడిపెల్లి లక్ష్మీకాంతరావు అనే వ్యక్తి ఆధార్ నెంబర్‌ను ఈ భూమిని లింక్ చేశారు. ఇంటిపేరు ఒకటే కావడంతో పాటు లక్ష్మణ్‌రావుకు లక్ష్మీకాంతరావుకు పేరులోనూ సారూప్యత ఉండడంతో రెవెన్యూ అధికారుల సహకారంతో 324 సర్వేనెంబర్‌లోని 57.04 ఎకరాల భూమిని వెబ్ రికార్డుల్లోకి ఎక్కించినట్లు స్పష్టమవుతోంది. తమకు 324 సర్వేనెంబర్‌లో అంగుళం భూమి కూడా లేదని, చనిపోయిన తన తండ్రి పేరుతో పహాణిల్లోకి భూమి ఎక్కించాల్సిన అవసరం తనకేంటని సాక్షాత్తూ ఎమ్మెల్యే దివాకర్‌రావు స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ వివాదం కొత్త మలుపులు తిరుగుతోంది. ఎమ్మెల్యేను పావుగా వాడుకునేందుకు ఆయనకు సన్నిహితంగా ఉండేవారు 2012లో ఈ పహాణి తయారు చేయించారా? లేక ఇక్కడి భూములను ఆక్రమించిన వారు గాని, అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన వారు గాని ముందు జాగ్రత్తగా ఎమ్మెల్యే తండ్రి పేరుతో 'భూమాయ' చేసే ప్రయత్నం చేస్తున్నారా అనేది అంతుపట్టని విషయం.

లక్ష్మీకాంతరావు ఆధార్ కార్డును ఎవరు లింక్ చేశారు?

వివాదాస్పద సర్వే నెంబర్ 324లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న భూమి 117.04 ఎకరాలు. ఇందులో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీకి తొలుత 60 ఎకరాలు ధారాదత్తం చేసింది. అప్పుడు మిగిలే భూమి 57.04 ఎకరాలు. ఈ భూమి నుంచి 1990లో మరో 10.25 ఎకరాలను ఏసీసీకి ఇవ్వగా, మిగతా 34 ఎకరాలపై చిలుకు భూమిని పదవీ విరమణ చేసిన సైనికులు, దళితులకు 1970 ప్రాంతంలోనే ప్రభుత్వం అసైన్డ్ చేశారు. తద్వారా రికార్డుల ప్రకారం 12.04 ఎకరాల భూమి మాత్రమే ఇక్కడ ఉండాలి. కానీ దశాబ్దాల క్రితం ఏసీసీకి ఇచ్చిన 60 ఎకరాలు పోగా మిగిలిన 57.04 ఎకరాలు మొత్తాన్ని ఎమ్మెల్యే తండ్రి లక్ష్మణ్‌రావు పేరు మీదికి 2012లో ఎవరి ప్రోద్బలంతో వెబ్ రికార్డుల్లోకి ఎక్కించారనేదే అంతు పట్టని విషయం. కాగా లక్ష్మణ్‌రావు పేరు మీద భూమి ఉన్నట్లు చూపుతూ ఆ భూమికి మంచిర్యాల మండలం నంనూరు గ్రామానికి చెందిన నడిపెల్లి లక్ష్మీకాంతరావుకు చెందిన ఆధార్‌నెంబర్ '808578011466' ను లింక్ చేయడం వెనుక కుట్ర దాగి ఉన్నట్లు అర్థమవుతుంది. ఈ కుట్రలో భాగస్వాములెవరనేది రెవెన్యూశాఖ, ఇంటలిజెన్స్ బ్యూరో విచారణలో మాత్రమే తేలాల్సిన అంశం.

94/అ లో 7 గుంటలు

పాత మంచిర్యాల గ్రామ పరిధిలోని 94/అ సర్వే నెంబర్‌లోని 7 గుంటల భూమి కూడా నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద నమోదై ఉంది. లక్ష్మణ్‌రావు ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి కాబట్టి ఆయన పేరున 7 గుంటల భూమి ఉండడం పెద్ద విశేషమేమీ కాదు. కానీ ఆ భూమికి కూడా నంనూరు గ్రామానికి చెందిన నడిపెల్లి లక్ష్మీకాంతరావు ఆధార్‌కార్డు(808578 011466)ను లింక్ చేయడమే ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. లక్ష్మణ్‌రావు సొంతంగా చెబుతున్న ఈ భూమీ 2012 మే 31న వెబ్ పహాణీలోకి ఎక్కడం విశేషం. అంటే 2012లో మంచిర్యాల రెవెన్యూ గ్రామం పరిధిలోని రెవెన్యూ రికార్డులన్నీ తప్పుడు తడకలతోనే నిండాయా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

ఎమ్మెల్యే కుటుంబంతో, ఆ భూమితో మాకు సంబంధం లేదు

మంచిర్యాలలోని 324 సర్వే నెంబర్‌లో గల 117.04 ఎకరాల భూమితో తనకెలాంటి సంబంధం లేదని మంచిర్యాల మండలం నమ్నూరు గ్రామానికి చెందిన నడిపెల్లి లక్ష్మీకాంతారావు 'సాక్షి'కి వివరణ ఇచ్చారు. 'మీరు చెప్పే ఆధార్ కార్డు నెంబర్ 808578011466 నాదే. నా ఆధార్ నెంబర్‌ను వినియోగించుకోవలసిన అవసరం ఎవరికి, ఎందుకుందో నాకు తెలియదు. ఎమ్మెల్యేది నాది ఇంటిపేరు ఒకటే. గోత్రాలు వేరు. నాకు ఆ కుటుంబంతో సంబంధం లేదు. నాకున్న నమ్నూరులో ఉన్న 48 ఎకరాల భూమి ఎల్లంపల్లి ప్రాజెక్టులో పోయింది. తుమ్మిడిహెట్టిలో మరో 23 ఎకరాలు పోయింది. నాకు ఎక్కడా భూమి లేదు' అని చెప్పారు. ఈ వివాదంతో నాకెలాంటి సంబంధం లేదని ఆయన వివరణ ఇచ్చారు.

– నంనూరు నివాసి
నడిపెల్లి లక్ష్మీకాంతరావు

రెవెన్యూ సిబ్బందిదే పూర్తి తప్పు

2003లో చనిపోయిన మా నాన్న నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 2012లో పహాణీల్లోకి పేరు ఎలా ఎక్కుతుంది. దీనికి పూర్తి బాధ్యత రెవెన్యూ సిబ్బందినే వహించాలి. మా నాన్న పేరిట 324 సర్వే నంబరులో 57.04 ఎకరాలు ఉందని వచ్చింది. కాని అక్కడ అసలు భూమే లేదని, రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదైందని ఆర్డీవో వివరణ ఇచ్చారు. ఇప్పుడు కొత్తగా మరోచోట 94/అలో 7 గుంటల భూమి ఉందని అంటున్నారు, ఇలా చనిపోయిన మా తండ్రి పేరునే పహాణీల్లోకి ఎక్కించిన రెవెన్యూ అధికారులెవరో వెంటనే విచారణ చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేరే వ్యక్తి ఆధార్ నంబరును మా నాన్న పేరుకు జతచేసి పహాణీలోకి ఎక్కించింది ఎవరో విచారణ చేయాలి.

– నడిపెల్లి దివాకర్‌రావు, మంచిర్యాల ఎమ్మెల్యే

జిల్లాలో 8.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో శుక్రవారం నుంచి శనివారం వరకు 8.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జన్నారం మండలంలో 18.2 మిల్లీమీటర్లు, దండేపల్లిలో 12.23, లక్షెట్టిపేటలో 10.2, హాజీపూర్‌లో 13.6, కాసిపేటలో 1.6, తాండూర్‌లో 15.4, నెన్నెలలో 17. 67, బెల్లంపల్లిలో 3.75, మందమర్రిలో 1, మంచిర్యాలలో 8.95, నస్పూర్‌లో 40.8, జైపూర్‌లో 3.95, భీమారంలో 1, చెన్నూర్‌లో 0.8, కోటపల్లిలో 0.17 మిల్లీమీటర్ల వర్షం కురిసిం ది. జిల్లా సాధారణ వర్షపాతం 791.8 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకు 495.3 మిల్లీమీటర్లు నమోదైంది. జిల్లా సగటున వర్షపాతం 37 శాతం లోటుగా ఉంది. జిల్లాలో 18 మండలాలకు గాను 17 మండలాల్లో 20 శాతం నుంచి 60 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

పునర్విభజన..!

సాక్షి, ఆదిలాబాద్: పంచాయతీ క్లస్టర్ల పునర్విభజన (రీఆర్గనైజేషన్) చేపట్టాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. పునర్విభజన ఎలా ఉండాలనే దానిపై సూచనలు, సలహాలు స్వీకరిస్తోంది. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నీతూకుమారి ప్రసాద్ ఆదేశాల నేపథ్యంలో ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ గురువారం హైదరాబాద్‌లో జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశమయ్యారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం జిల్లాల డీపీవోలు జితేందర్‌రెడ్డి, గంగాధర్, చంద్రశేఖర్, గంగాధర్‌గౌడ్‌లు ఉమ్మడి జిల్లా నుంచి ఈ సమావేశంలో పాల్గొని విభజనకు సంబంధించి పలు సూచనలు తెలిపారు.

పునర్విభజన ఇలా..

పునర్విభజన విషయంలో పలు జిల్లాల నుంచి జిల్లా పంచాయతీ అధికారులు సూచనలు, సలహాలు అందజేసినట్లు ఉమ్మడి జిల్లా అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా గతంలో రీఆర్గనైజేషన్ జరిగినప్పుడు రెవెన్యూ, పంచాయతీలకు కలిపి క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పంచాయతీకి పూర్తి స్థాయిలో అనువుగా లేవని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవేళ రీఆర్గనైజేషన్ చేపడితే గ్రామపంచాయతీ పరిస్థితులకు తగినట్లుగా ఉండాలని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం నాలుగు పంచాయతీలకు కలిపి క్లస్టర్ ఉండగా, దాన్ని రెండు పంచాయతీలకు కలిపి ఒక క్లస్టర్‌గా చేపడితే పలు విధాలుగా ప్రయోజనంగా ఉంటుందని పేర్కొన్నారు. కొన్ని క్లస్టర్లలోని అన్ని పంచాయతీల్లో జనాభా అధికంగా ఉండడంతో అక్కడ పని చేస్తున్న కార్యదర్శులపై భారం పడుతోందని, దీంతో జనాభా అధికంగా ఉన్న పంచాయతీలకు ఒక్కో క్లస్టర్‌ను కేటాయించాలనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. లేని పక్షంలో జనాభా అధికంగా ఉన్న దగ్గర అదనపు కార్యదర్శి పోస్టులను కేటాయించాలని కోరారు. క్లస్టర్లలో అధిక హ్యాబిటేషన్లు ఉండడం, ఆ హ్యాబిటేషన్ల నుంచి క్లస్టర్‌కు సుమారు 15నుంచి 20కిలో మీటర్ల దూరం ఉండడంతో ఇబ్బందిగా మారుతోందని, ఈ దృష్ట్యా దూరభారం లేకుండా క్లస్టర్ల నిర్మాణం ఉండేలా చూడాలని సూచించారు. గత రీఆర్గనైజేషన్‌లో ఆదాయం అధికంగా ఉన్న పంచాయతీలను గ్రేడ్–4గా పరిగణించారని, అలాగే అర్హత లేనప్పటికీ కొన్ని గ్రేడ్–1లో ఉన్నాయని, ఈ పునర్విభజనలో గ్రేడింగ్ పరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాలని అధికారులు కోరారు. ప్రభుత్వం తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేయాలని భావిస్తున్నందున ఆ ప్రక్రియ తర్వాత క్లస్టర్ల రీఆర్గనైజేషన్ చేపట్టాలని పలువురు డీపీవోలు సూచించారు. తద్వారా క్లస్టర్ల రీఆర్గనైజేషన్‌లో స్పష్టత వస్తుందని అభిప్రాయపడ్డారు.

ఉమ్మడి జిల్లాలో క్లస్టర్ల వివరాలు..

జిల్లా	గ్రామపంచాయతీలు	క్లస్టర్లు
కుమురం భీం	173	153
మంచిర్యాల	210	120
ఆదిలాబాద్	243	170
నిర్మల్	240	137
మొత్తం	866	580

పంచాయతీలుగా మారనున్న 203 తండాలు..

గతంలో గ్రామపంచాయతీకి ఒక్కో కార్యదర్శి పోస్టు ఉండేది. పంచాయతీల్లో 2005–06 సంవత్సరంలో క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడు జరిగిన పునర్విభజనలో ఉమ్మడి జిల్లాలో 866 గ్రామపంచాయతీలకు 580 క్లస్టర్లు ఏర్పడ్డాయి. 3నుంచి 5 గ్రామపంచాయతీలకు కలిపి ఒక క్లస్టర్‌గా ఉంది. ఆ తర్వాత పునర్విభజన జరగలేదు. ప్రస్తుతం జనాభాతో పాటు గ్రామపంచాయతీల ఆదాయం పెరగడంతో ప్రభుత్వం మళ్లీ పునర్విభజనపై దృష్టి పెట్టిందని అధికారులు పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు హామీ నిలుపుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. జిల్లాల వారీగా అర్హత ఉన్న తండాలు, గూడేలను గుర్తించారు. ఉమ్మడి జిల్లాలో 203 తండాలు కొత్త పంచాయతీలుగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది. తద్వారా గ్రామపంచాయతీల సంఖ్య 1069కి పెరగనుంది. ఇదిలా ఉంటే.. గూడేలు, తండాలు కాకుండా కొన్ని జిల్లాల్లో జనాభా అధికంగా ఉన్న హ్యాబిటేషన్లను గ్రామపంచాయతీలుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వాటి ద్వారా మరిన్ని పంచాయతీలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. గ్రామపంచాయతీలకు సంబంధించి ప్రతీ రశీదు, వ్యయానికి సంబంధించిన వివరాలన్నింటినీ ప్రియా సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్‌లో చేస్తున్నారు. గ్రామపంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, జనరల్, ట్రైబల్, ఎస్సీ, తలసరి రూ.4, ప్రొఫెషనల్ ట్యాక్స్, సీనరేజ్ నిధులు వస్తాయి. ఈ నేపథ్యంలో నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు పర్యవేక్షణ పెంచేందుకు క్లస్టర్లు ఉపయుక్తంగా ఉంటాయనేది ప్రభుత్వ యోచన. క్లస్టర్ల పెంపు ద్వారా సెక్రటరీ పోస్టులతో పాటు అదనంగా ఆపరేటర్ పోస్టులు కూడా భర్తీ చేయాల్సి ఉంటుంది.

ఈ-గ్రామపంచాయతీపై చర్చ



క్లస్టర్ల రీఆర్గనైజేషన్‌పై పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు జిల్లాల వారీగా సూచనలు, సలహాలు తెలియజేశాం. ప్రధానంగా గ్రామపంచాయతీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రతీ లావాదేవీలను ఈ గ్రామపంచాయతీలో నమోదు చేసే విషయంలో ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. పారదర్శకమైన పాలన కోసం కృషి చేస్తోంది.

– జితేందర్‌రెడ్డి,
జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

సాక్షి

| ఆదివారం |

ఆగస్టు | 27 | 2017

కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య

గాదిగూడ(నార్నూర్): కట్నం వేధింపులతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బొడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఎంపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ అనిత(30)తో బొడ్డిగూడ గ్రామానికి చెందిన రాథోడ్ గణేశ్‌కు 2011 సంవత్సరంలో వివాహమైంది. వీరికి ఏడాదిన్నర కొడుకు ఉన్నాడు. భర్త గణేశ్, అత్త జెవంతబాయి, మరిది సురేశ్ కొంతకాలంగా అదనపు కట్నం కోసం అనితను వేధిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్త, మరిది స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. మృతురాలి తండ్రి చౌహాన్ మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డీఎస్పీ చంద్రప్రభ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ వసంత్ తెలిపారు.



మృతి చెందిన అనిత

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ.లక్ష జరిమానా

జన్నారం(ఖానాపూర్): బైండోవర్ ఉల్లంఘన కింద ఒకరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ తహసీల్దార్ మనోహర్‌రావు శనివారం నోటీసు పంపినట్లు ఎక్సైజ్ ఎస్సై గంగారెడ్డి తెలిపారు. మండలంలోని మొర్రిగూడకు చెందిన లావుడ్యా రాజు గతంలో గుడుంబా తయారుచేస్తూ పట్టుబడ్డాడు. ఈమేరకు ఎక్సైజ్‌పోలీసులు అతడిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఆయనా మళ్లీ గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడడంతో బైండోవర్ ఉల్లంఘిన కింద అతడికి రూ.లక్ష జరిమానా విధిస్తూ తహసీల్దార్ నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

పేకాటలో ఉపాధ్యాయులు..!

- ఓ సంఘం కీలకనేతపై కేసు నమోదు !
- మేలో పేకాటాడుతూ పట్టుబడిన వైనం
- కేసు నీరుగార్చేందుకు తీవ్ర యత్నాలు
- ఇప్పటికీ కేసు కొలిక్కి రాకపోవడంపైనే చర్చ

సాక్షి, మంచిర్యాల : ఆయనో ఉపాధ్యాయ సంఘానికి ప్రధాన నేత, విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఆ ఉపాధ్యాయులే పట్టు తప్పారు. మే నెల 16న సీసీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంతోష్‌నగర్‌లో ఓ ఇంట్లో ఓ ఉపాధ్యాయ సంఘం నేతతోపాటు మరో ఆరుగురు ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు మద్యం సేవిస్తూ, పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. అదే రోజున వారి నుంచి రూ.54,210 స్వాధీనం చేసుకుని కేసు కూడా నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు బయటకు రాకుండా ఉండేందుకు ఆ ఉపాధ్యాయ సంఘం నేత తన పలుకుబడిని ఉపయోగించాడు. దీంతో ఈ విషయం ఆలస్యంగా బయటకు పొక్కింది. మేలో కేసు నమోదు కాబడినా, మూడు నెలలు దాటినా ఇప్పటి వరకు కేసు ముందుకు ఎందుకు కదలడం లేదనే చర్చ ఉపాధ్యాయ వర్గాల్లో జరుగుతోంది. పేకాటలో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరిచి, వారికి జరిమానా విధిస్తారు. కాని కేసు నమోదు కాబడి మూడు నెలలు కావస్తున్నా, వారి కేసు ముందుకు సాగకుండా పెద్ద ఎత్తున ఆ సంఘం నాయకుడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పేకాటలో పట్టుకున్న నాటి నుంచే ఈ విషయాన్ని గోప్యంగా పోలీసులు ఎందుకు ఉంచుతూ వచ్చారు, కేసు నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారా అనే అనుమానాలపై పలువురు చర్చించుకుంటున్నారు. కేసు నిర్ధారణ అయితే శాఖాపరంగా చర్యలు ఉంటాయని, అందుకే కేసు ముందుకు సాగకుండా ఆపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఇలా మద్యం సేవిస్తూ, పేకాటలో పట్టుబడిన వారు చిన్నారులకు విద్యాబుద్ధులను ఎలా నేర్పిస్తారనే చర్చ కూడా సాగుతోంది.

ప్రమాదవశాత్తు మంటలంటుకొని
బాలికకు గాయాలు



చికిత్స పొందుతున్న అర్చన

ఇంద్రవెల్లి(ఖానాపూర్): మండలంలోని గిన్నేర పంచాయతీ పరిధి తుమ్మగూడ గ్రామానికి చెందిన సిడాం అర్చన(12) శుక్రవారం తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో వంట చేస్తుంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న కిరోసిన్ బాటిల్ పొయిపై పడడంతో ఒక్కసారిగా మంటలు లేచాయి. దీంతో అర్చనకు తీవ్ర గాయలయ్యాయి. చుట్టు పక్కల వారు గమనించి వెంటనే ఇంద్రవెల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం బాగానే ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



తీవ్రంగా గాయపడిన కిషన్

ఇంద్రవెల్లి(ఖానాపూర్): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం చో టు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అంజీ గ్రామానికి చెందిన గవడే కిషన్, ఇంద్రవెల్లికి చెందిన గాయిక్వాడ్ ధన్‌రాజ్ బైక్‌పై మార్కెట్‌కు వెళ్లి వస్తుండగా స్థానిక తెలంగాణ తల్లి చౌక్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో ఉట్నూర్ నుంచి వేగంగా వచ్చిన కారు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈఘటనలో కిషన్, ధన్‌రాజ్‌కు గాయలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని మండలకేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కిషన్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగారాం తెలిపారు.

పురుగుల మందు ప్రభావంతో ఒకరి మృతి

లక్సెట్టిపేట(మంచిర్యాల): మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన లింగయ్య(42) పత్తి చేనుకు మందు పిచికారీ చేస్తుండగా.. దాని ప్రభావంతో అస్వస్థతకు గురై మృతి చెందినట్లు ఎస్సై సమ్మయ్య తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మంచిర్యాల మున్సిపాలిటీలో ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తున్న లింగయ్య ఆదివారం తన పత్తిచేనులో పురుగుల మందు పిచికారీ చేసేందుకు వెళ్లాడు. మాస్క్ లేకుండా చేనుకు మందు కొట్టగా ఆ వాసన కారణంగా అస్వస్థతకు గురయ్యాడు. ఇంటికి వచ్చి కింద పడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులున్నారు. భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధర్మరావుపేట ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కాసిపేట(బెల్లంపల్లి): మండలంలోని ధర్మరావుపేట జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజయ్యను జిల్లావిద్యాధికారి రవికాంత్‌రావు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు, ఇన్‌చార్జి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన రాజయ్య తోటి ఉపాధ్యాయులను వేధిస్తున్నట్లు ఉపాధ్యాయులందరూ డీఈవోకు పిర్యాదు చేశారు. మందమర్రి ఎంఈవోను విచారణాధికారిగా నియమించి విచారణకు ఆదేశించారు. విచారణ చేసిన ఎంఈవో నివేదిక డీఈవోకు సమర్పించగా.. సస్పెండ్ ఆదేశాలు జారీ చేశారు. గురువారమే ఎంఈవోకు ఆదేశాలు పంపగా ఉపాధ్యాయుడికి అందించినా గోప్యంగా ఉంచారు. గోప్యత విషయంలో ఎంఈవో తీరును పలువురు తప్పుపడుతున్నారు.

క్వారీ గుంతలో పడి బాలుడి మృతి



రోదిస్తున్న కుటుంబసభ్యులు

నేరడిగొండ(బోథ్): క్వారీ గుంతలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొర్టికల్ గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపూర్ గ్రామానికి చెందిన సాబ్లే చెత్తర్‌సింగ్ కుమారుడు విజయ్‌కుమార్(13)బంధం వద్ద గల తన మేనత్త ఇంట్లో ఉంటున్నాడు. ఈక్రమంలో శుక్రవారం పశువులను మేతకు తీసుకెళ్లాడు. కొర్టికల్ శివారులో కేఎన్‌ఆర్‌సీ వారు తవ్విన క్వారీ గుంతలో గల నీటిలో స్నానం చేసేందుకు దిగి అందులో మునిగిపోయాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు అక్కడికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీయించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య



మృతి చెందిన అశ్విని

సారంగాపూర్(నిర్మల్): తల్లి మందలించిందని మండలంలోని రవీంద్రనగర్ తండాకు చెందిన చౌహాన్ అశ్విని(11) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాలపడింది. పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన ప్రకారం.. అశ్విని స్వర్ణ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. ఇటీవల తీజ్ పండుగకు ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో స్కూల్‌కు వెళ్లమని తల్లి గుంపాబాయి చెప్పగా.. వెళ్లనని చిన్నారి మారాం చేయడంతో గట్టిగా మందలించింది. తీవ్ర మనస్తాపానికి గురైన అశ్విని తల్లి వ్యవసాయ పనులకువెళ్లిన సమయంలో ఇంట్లో నిలువ ఉంచిన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. తండ్రి గణేశ్ మూడేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

ఆటో బోల్తాపడి ఐదుగురికి గాయాలు

నేరడిగొండ(బోథ్): మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం ఆటోబోల్తా పడిన సంఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. బుగ్గారం గ్రామం నుంచి నేరడిగొండకు ఆటోలో వస్తుండగా స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న అదే గ్రామానికి చెందిన తుకారాం, ప్రేమ, శీలబాయి, లక్ష్మణ్, అంకుష్‌కు గాయాలయ్యాయి. వీరిని ఎన్‌హెచ్‌ఐ అంబులెన్స్‌లో నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం అతివేగం, డ్రైవర్ అజాగ్రత్త వల్లే జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

కబడ్డీ అండర్-17 ఎంపిక పోటీలు

నస్పూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి కబడ్డీ అండర్–17 ఎంపిక పోటీలను నిర్వహించారు. తహసీల్దార్ కుమారస్వామి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రాంచందర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాజయ్య, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, అండర్–17 బాలబాలికల పర్యావేక్షకులు మీనారెడ్డి, గోపాల్, సింగాపూర్ సర్పంచ్ రాజేంద్రపాణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తెలంగాణ పీఆర్ ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి



మృతుడి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకుంటున్న ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ రాజ్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఏఈఈ దేవి శ్రీకాంత్ ఆత్మహత్య దారుణ ఘటన అని, పంచాయతీ రాజ్ శాఖ తరఫున ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. మంచిర్యాల పంచాయతీ రాజ్ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఈఈ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల జిల్లా వెలటూర్ మండలం ఎండపల్లి గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి వ్యక్తిగతంగా ఆర్థిక సహకారం అందజేసిన తెలిపారు. శ్రీకాంత్ ఉద్యోగం రెగ్యులర్ కానందున ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి ఆ కుటుంబాన్ని ఆదుకునేలా చూస్తామని అన్నారు. సమావేశంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీర్(సీఈ) జాన్ మిల్టన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఐ.రమేశ్, మంచిర్యాల ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్(ఈఈ) పి.కేశవరావు, నిర్మల్ డెప్యూటీ ఈఈ ఎం.యాదగిరి, ఏఈఈ మమత పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు / ఆదిలాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.4°/25.2° / 31.6°/20.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522



అటవీ సంపదను కాపాడాలి

- మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్
- జిల్లాలో ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వోల పర్యటన
- హరితహారం నిర్వహణ బాగుందన్న ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వోలు



పర్యటనకు వచ్చిన ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వోలు

మంచిర్యాలక్రైం: అటవీ సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అటవీశాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని దూలపల్లి అటవీ అధికారుల శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న వివిధ రాష్ట్రాలకు చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్(ఎఫ్‌ఆర్‌ఓ)లు 70 మంది శనివారం మంచిర్యాల జిల్లాకు చేరుకున్నారు. శిక్షణలో భాగంగా జిల్లా అటవీశాఖ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని గాంధారి వనం పార్కు, రాళ్లవాగు, పాత మంచిర్యాల సమీపంలోని స్మృతి వనం సందర్శించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌ఓ మాట్లాడుతూ అటవీ శాఖలో ఉద్యోగం కత్తి మీద సాములాంటిదని అన్నారు. అటవీ సంపదను కాపాడితే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ రీత్యా చేయాల్సిన విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఫ్‌ఆర్‌వో మానయ్య, దూలపెల్లి ఎఫ్‌ఆర్‌వో మోహన్, ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వోలు పాల్గొన్నారు.

హరితహారం బాగుంది..



తెలంగాణకు హరితహారం కార్యక్రమం బాగుంది. అడవిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అటవీ సంపద వల్ల ఎంతోమంది నిరుపేదలు ఉపాధి పొందుతున్నారు. చెట్లు ఉంటేనే వర్షాలు ఎక్కువగా ఉంటాయి. దీని ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది.

– దయాల్ చక్రభర్తి, ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వో, యూపీ

అటవీ సంపదను కాపాడాలనే తపనతో..



అటవీ సంపద కాపాడాలనే తపనతో ఉద్యోగంలో చేరాను. వనాల్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. మంచిర్యాల జిల్లాలో అడవి బాగుంది. గాంధారి వనం, స్మృతివనం, పాత మంచిర్యాల పార్క్ బాగున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను కాపాడేందుకు చర్యలు తీసుకుంటోంది.

– ప్రమిక లామా, ట్రెయినీ ఎఫ్‌ఆర్‌వో, హర్యానా

బదిలీ వర్కర్లను పర్మినెంటు చేయాలి



ఆర్కే 5గనిపై మాట్లాడుతున్న హెచ్ఎమ్మెస్ కేంద్ర ఉపాధ్యక్షుడు సత్తయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల): బదిలీ వర్కర్లు, బదిలీ ఫిల్లర్లను పర్మినెంట్ చెయ్యాలని హెచ్ఎమ్మెస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆర్కే 5 గనిపై శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 190/240 మస్టర్లు నిండిన వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. కంపెనీ గత సంవత్సరం సాధించిన లాభాల నుంచి కార్మికులకు 30 శాతం వాటా ఇవ్వాలని తెలిపారు. అనంతరం రెండో షిఫ్ట్‌లో ఆర్కే 7, ఎస్సార్పీ 3 గనులపై గేట్‌మీటింగ్‌లు నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ సమావేశాల్లో యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, సెక్రెటరీ తిరుపతిగౌడ్, నాయకులు భిక్షపతి, కరీముల్లా, పొగాకు రమేశ్, ఎం.రాజేంద్రప్రసాద్, కొమ్ము వెంకన్న, కాల్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ) 9010204423, మంచిర్యాల సిటీ 9603505050, మంచిర్యాల క్రైం 7396097175
మంచిర్యాల అర్బన్ 9866342353, మంచిర్యాల అగ్రికల్చర్ 9985600781, హాజీపూర్ 9849248188,
శ్రీరాంపూర్ 9063117769, నస్పూర్ 9177778751, లక్షెట్టిపేట 9849954456,
దండేపల్లి 9963306884, జన్నారం 9492132722

హైటెక్ గణేష్ మండలి మండపంలో పూజలు



విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు

- ఉండ్రాలయ్యకు నవరాత్రులు పూజలు
- ఏకదంతుడి పూజ ప్రత్యేకం
- పండ్లు, పుష్పాలు, పత్రితో ఆరాధన

మంచిర్యాలఅర్బన్: విఘ్నాలను నివారించే విఘ్నేశ్వరుడి జన్మ దినమే వినాయక చవితి. ప్రతి ఏటా భాద్రపద మాసంలో శుక్లపక్షమి చవితి రోజున ఈ పండుగ వస్తుంది. భారతీయ సమాజంలో వినాయక చవితికి విశేషమైన విశిష్టత ఉంది. ఆది దంపతులు పార్వతీ– పరమేశ్వరుల ప్రథమ కుమారుడైనా వినాయకుడిని పూజించనిదే ఏ పనిని ప్రారంభించరు. గణనాథుని కృప ఉంటే అన్ని విజయాలే లభిస్తాయి. నవరాత్రుల పాటు నిర్వహించే ఈ పర్వదిన ఉత్సవాల్లో పెద్దలతో పాటు పిల్లలు ఉత్సహంగా పాల్గొంటారు. ప్రతి ఇంటా వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠిస్తారు. తొమ్మి రోజుల పాటు వివిధ రకాలైన పండ్లు, పుష్పాలు పత్రితో పూజించి నిమజ్జనం చేయడం ఆనవాయితీ.

ముక్తికి సోపానం



భగవతరాధన ముక్తి సోపానం, అన్నింట్లో ప్రప్రథంగా పూజించే అది దేవుడు గణపతి. వర్షకాలంలో వ్యాధికారక క్రీములు పెరుగుతాయి. దీంతో ప్రజలు వ్యాధులకు గురవుతుంటారు. వినాయక చవితి సందర్భంగా పూజించే 21 రకాల ఆకులలో ఔషధ గుణాలున్నాయి. వారం రోజులు నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో వినాయకుడికి పత్రి పూజతో వాతావరణంలో క్రీములు అంతరించిపోతాయి. ఆరోగ్యం సిద్ధిస్తోంది.

– రాజేంద్రప్రసాద్, అర్చకుడు

ఉండ్రాళ్లు ప్రత్యేకం..

వినాయకుడికి ప్రత్యేకంగా ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. బియ్యం, పాలు, చక్కెర, బెల్లంతో ఆవిరితో ఉడికించి ఉండ్రాళ్లు తయారు చేస్తారు. పూజకు ప్రత్యేకంగా 21 పత్రాలు (ఆకులతో) ఉపయోగిస్తారు. ఉదయం 6 గంటల నుంచి 10గంటలోపు, సాయంత్రం 6గంటల నుంచి 7.30 గంటలోపు గణపతి పూజ చేస్తారు.



హైటెక్ సిటీ కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు

పత్రాలు (ఆకులు)

పూజకు ప్రత్యేకంగా 21 రకాల పత్రాలు వాడతారు. అందులో గరిక, గండకీ పత్రం, విష్ణు క్రాంత, ఉత్తరేణి, గన్నేరు, వావిలి, జమ్మి, జాజి, మామిడి, తులసి, మారేడు, మాచీపత్రం, వాకుడు, రావి, దానిమ్మ, జిల్లేడు, మద్ది, దేవ ధారు, మరవం, రేగు.

విభిన్న రూపాయ..



నస్పూర్: శ్రీరాంపూర్‌లో విద్యుత్ దీపాల కాంతులలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం



జన్నారం: లిటిల్‌హాన్స్ పాఠశాలలో కొలువుదీరిన మట్టి వినాయకుడు



మంచిర్యాలరూరల్: గుడిపేట బెటాలియన్‌లో పూజలు


నియోజకవర్గవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోనూ వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి గణనాథుడిని ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజల మధ్య వినాయక చవితిని భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు. పలుచోట్ల భారీ విగ్రహాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రత్యేకత చాటుకున్నారు.



మంచిర్యాలఅర్బన్: ఆకట్టుకునేలా మండపం డెకరేషన్



లక్సెట్టిపేట: పాతబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



దండేపల్లి: ప్రతిష్ఠించేందుకు తరలుతున్న వినాయక విగ్రహాలు



మంచిర్యాలఅర్బన్: విశ్వనాథ ఆలయంలో గణేష్ మహల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మట్టి వినాయకులనే పూజిద్దాం

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్


మంచిర్యాలటౌన్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే పూజిద్దామని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా తెలంగాణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్ల శంకర్, కౌన్సిలర్ షఫీ పాల్గొన్నారు.

- పట్టణంలోని హైటెక్‌సిటీ కాలనీకి చెందిన మల్రోజు రవీందర్‌రావు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో హైటెక్‌సిటీ కాలనీ అధ్యక్షుడు పురెల్ల పోచమల్లు, పొన్న మల్లయ్య, హన్మంతరావు, కృష్ణమూర్తి, గ్రీన్‌కోర్ శిక్షకులు గుండేటి యోగేశ్వర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మంచిర్యాల లయన్స్ క్లబ్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వాటర్ ట్యాంకు వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్‌పర్సన్ గుండ శ్రీనివాస్, అధ్యక్షుడు కొమ్మురి శ్రీధర్‌బాబు, కార్యదర్శి కొత్త సురేందర్, కోశాధికారి ముకేశ్, సభ్యులు శ్రీనివాస్, భాస్కర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులకు మహా స్పందన..



మట్టి విగ్రహాల కోసం ఎగబడుతున్న ప్రజలు

మట్టి వినాయక విగ్రహాలకు ఈసారి మహాస్పందన లభించింది. రమణానంద మహర్షి సత్సంగ్, వాసవి క్లబ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

– మంచిర్యాలఅర్బన్

ఆదివాసీలను బతకనీయరా?

- అభివృద్ధి ముసుగులో దోపిడీ
- హెచ్‌ఆర్‌ఎఫ్ ఉభయ రాష్ట్రాల కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు

కెరమెరి(ఆసిఫాబాద్): అనాదిగా అడవులను నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలను అభివృద్ధి పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, జీవించే హక్కును హరించివేస్తున్నారని మానవహక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు అన్నారు. హెచ్‌ఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో నేడు ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే మానవహక్కుల వేదిక 6వ మహాసభ కరపత్రాలను ఆయన కెరమెరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ భావితరాల కోసం ఆ వనరులను కాపాడుకుంటున్న ఆదివాసీల జీవనం నేడు సంక్షోభంలో పడిందన్నారు. కానీ ఆ వనరులపై గిరిజనేతరుల ఒత్తిడి పెరిగే కొద్ది ఈ హక్కు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల పేరుతో, కవ్వాల అభయారణ్యాల పేరుతో అడవిలో వారి ఉనికి ప్రమాదంగా మారిందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల తాగునీరు, వైద్యం కరువై పిట్టల్లా రాలుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెసా చట్టాన్ని అమలు చేయకుండా విస్తరణ పేరుతో చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఓసీల వల్ల గ్రామాల మధ్య ఉన్న సంబంధాలు తగ్గిపోతున్నాయని చెప్పారు. అభివృద్ధి ముసుగులో దోపిడి వల్ల ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఆత్మహత్యలు చేస్తున్నారన్నారు. హెచ్‌ఆర్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, సుగుణ, జిల్లా నాయకులు నైతం నారాయణ, కనక వెంకటేశ్వర్, శంకర్, సునీల్, శ్యాంరావు, ఆనంద్‌రావు, భీంరావు, మోతీరాం, అర్జున్, మారుతి, బాదిరావు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఐటీఐ దరఖాస్తు గడువు 28

మంచిర్యాలసిటీ: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో అర్హత గల విద్యార్థులు చేరుటకు రెండో విడత దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నామని ఉమ్మడి జిల్లా కన్వీనర్ జి.లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో సీటు రానివారితో పాటు మొదటి విడతలో దరఖాస్తు చేసుకోని వారికి కూడా దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకొనుటకు ఈనెల 28 వరకు అవకాశం ఉందన్నారు.

‘గిరి ఉత్సవ్’కు అందరూ సహకరించాలి

- గిరి ఉత్సవ్ 2017 సమన్వయ కమిటీ సమీక్షలో అసిస్టెంట్ కలెక్టర్ గోపి

ఉట్నూర్(ఖానాపూర్): గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 2017 గిరి ఉత్సవ్ నిర్వహించేందుకు ఆయా సంఘాల సమన్వయ సభ్యులు సహకరించాలని అసిస్టెంట్ కలెక్టర్ గోపి కోరారు. శనివారం ఐటీడీఏ పరిపాలన భవనంలో గిరి ఉత్సవ్ 2017 సమన్వయ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం ఎలాంటి అనుభవం లేకుండానే గిరి ఉత్సవ్ 2016 దిగ్విజయంగా నిలిచిందని ఈ సంవత్సరం కూడా అన్ని తెగల సహకారంతో గిరి ఉత్సవ్ నిర్వహించాలన్నారు. పది గిరిజన తెగలు వారి వారి వేషాధరణ, సంస్కృతి ఉట్టి పడేలా కళారూపాలు ప్రదర్శించాలన్నారు. నాలుగు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. తెగల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంవత్సరం కొత్తగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సంబంధించి అందరికీ తెలిసేలా కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. తెగకు 100 మంది చొప్పున హాజరుకావాలన్నారు. కళాకారులు నాలుగు జిల్లా నుంచి హాజరు కావాలన్నారు. గత సంవత్సరంలో కల్పించిన విధంగా కళాకారులకు అన్ని సౌకర్యాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావ్, కుమురంభీం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావ్, ఆర్డీవో విద్యాసాగర్, డీడీ పోశం, ఈఈ రమేశ్, ఏపీఓ జనరల్ కుంర నాగోరావ్, ఏఓ భీం, సర్పంచులు బొంత ఆశారెడ్డి, మర్సుకోల తిరుపతి 10 తెగల సంఘ నాయకులు పాల్గొన్నారు.



హాజరైన సమన్వయ కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ గోపి

30న గిరిజన డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్‌లోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల (బాలుర)లో ఈ నెల 30న స్పాట్ అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాలుర కోసం మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో మధ్యాహ్నం 12గంటలకు కళాశాలకు హాజరుకావాలని తెలిపారు. బీఎస్సీ ఎంపీసీలో ఎస్టీల కోసం 18 సీట్లు, ఎస్సీ కేటగిరిలో 3, బీసీ ఏలో 1, బీసీ సీలో 1, ఓసీలో 1 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. బీకాంలో ఎస్టీలకు 4, ఎస్సీలకు 3, బీసీ ఏలో 1, ఓసీలో 1, బీసీ (సీ,డీ,ఈ)లకు ఒక సీటు ఖాళీగా ఉందని, బీఎస్సీ బీజెడ్‌సీలో ఎస్టీలకు 4 ఖాళీలు, బీఏలో ఎస్టీలకు 5, ఎస్సీలకు 5, బీసీ ఏకు 1, బీసీ (సీ,డీ,ఈ)లకు ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. వివరాలకు 9511668595లో సంప్రదించాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్సెస్సీ రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ నిర్వహించే ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ రమేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆరు నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు ఉంటుందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు ఈ నెల 28నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 8లోగా స్టడీ సర్కిల్ సెంటర్‌కు అందజేయాలని పేర్కొన్నారు. 17న ప్రవేశ పరీక్ష ఉంటుందని, మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో 75శాతం ఎస్సీలకు, 10శాతం ఎస్టీలకు, 15శాతం ఓబీసీలకు, మైనార్టీలకు కేటాయించనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు 9494149416, 9949289050 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మద్య నిషేధం కోసం ఉద్యమించాలి

నస్పూర్(మంచిర్యాల): మద్య నిషేధం కోసం ప్రతీ మహిళా ఉద్యమించాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.జ్యోతి పేర్కొన్నారు. శనివారం నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని నస్పూర్ వైన్స్ ముందు పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ప్రభుత్వం సంపూర్ణ మద్య నిషేధం చేపట్టాని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆమె మాట్లాడుతూ కుటుంబాలను విధ్వంసం చేస్తున్న మద్యంకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రజల త్యాగాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం మద్యంను ఏరులై పారిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఉండడానికి ప్రజలను మద్యం మత్తులో ఉంచుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలతో, మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్న మద్యం నిషేధం కోసం ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి అందె మంగ, కార్యకర్తలు వజ్ర, కవిత, భూమక్క, లక్ష్మి, పద్మ, నాగమణి, విజయ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకురాళ్లు

జేబులు నింపడానికే ‘కాళేశ్వరం’ పనులు

- కృష్ణ, గోదావరి జలాల రాష్ట్ర కమిటీ కన్వీనర్ రావుల రాంనాథ్

నిర్మల్‌రూరల్: మంత్రులు, కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే ప్రభుత్వం కాళేశ్వరం పనులు చేపట్టిందని కృష్ణ, గోదావరి జలాల రాష్ట్ర కమిటీ కన్వీనర్ రావుల రాంనాథ్ ఆరోపించారు. మండలంలోని మూతాపూర్ గ్రామంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రాణహిత, చేవెళ్ల పేరుతో గతంలో జిల్లాలో హైలెవల్ కెనాల్ పనుల కోసం రైతులకు చెప్పకుండానే బలవంతంగా భూములు లాక్కొని పనులు ప్రారంభించారన్నారు. కాళేశ్వరం బ్యారేజీ డిస్ట్రిబ్యూటర్ 27,28 కెనాల్ పనుల ప్రారంభం పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ చేపటడం సరికాదన్నారు. బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, రైతుల వద్ద భూములు బలవంతంగా లాక్కొని వారికి నష్టపరిహారం ఇవ్వకుండానే ప్రజలు ప్రారంభిస్తే అడ్డుకుంటామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు పవన్‌కళ్యాణ్, చరణ్, ప్రదీప్, గంగాధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రావుల రాంనాథ్



ఆలయంలో భక్తుల సందడి



భోసిలో కొలువు దీరిన కర్ర వినాయకుడు



హోమంలో పాల్గొన్న భక్తులు

ఆలయ ఆవరణలో అన్నదానం

'భోసి' నవ్వుల 'కర్ర గణేశ్'

- కోర్కెలు తీర్చే భోసి కర్ర వినాయకుడు
- 55 ఏళ్లుగా నిమజ్జనానికి దూరం
- యువకుల మాలధారణ
- గ్రామంలో ఒకే వినాయకుడు

అడుగడుగునా ఆదుకునే ఆది దేవుడికి రూపాలెన్నో.. రూపమేదైనా పాపాలు పరిహరించడమే ఆయన కున్న ప్రత్యేకత. అందుకే దేవుళ్లతోనే పూజలందు కుని ఆది దేవుడయ్యాడు. మనం మట్టి వినాయకుడిని చూశాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయ కుడిని చూశాం.. కానీ 'భోసి'లో నవ్వులు ఒలక బోస్తున్న కర్ర గణేశుడు దర్శనమిస్తున్నాడు.. 55 ఏళ్లుగా నిమజ్జనానికి దూరం ఉంటూ.. ఏటా పూజలందుకుంటున్న కర్ర గణేశ్‌పై 'సాక్షి' వీకెండ్..

తానూరు(ముథోల్):

యాభై ఐదేళ్లుగా కర్ర వినాయకుడు మండలంలోని భోసి గ్రామంలో పూజలందు కుంటున్నాడు. ఏటా వినాయక ఉత్సవాల సంద ర్భంగా కర్ర వినాయకున్ని ప్రతిష్టించి నిమజ్జనం చేయకుండా బావినీళ్లను చల్లి గ్రామంలోని లక్ష్మి నారాయణ ఆలయంలో భద్రపరుస్తారు. మళ్లీ ఏడాదికి గణపతి నవరాత్రులకు విగ్రహానికి రంగులు దిద్ది ప్రతిష్టించి పూజించడం అన వాయితీ. ఏటా కర్ర వినాయకుడిని పూజిస్తే సరిసంపదలు కల్గుతాయని గ్రామస్తుల నమ్మకం.

విగ్రహ తయారీదారు ఒక్కరే..

నిర్మల్‌కు చెందిన పోలకొండ గుండాజీ 1963లో భోసి వినాయక విగ్రహాన్ని తయారు చేశారు. మహారాష్ట్రలోని పాలజ్ విగ్రహాన్ని కూడా ఈయనే తయారు చేశారు. అప్పటి గ్రామస ర్పంచ్ గంగాధర్, పురోహితుడు సిద్ధయ్య, గ్రామస్తులు నిర్మల్‌కు గుండాజీ దగ్గరకు వెళ్లి విగ్ర హాన్ని తయారు చేయించి రూ. 51 చెల్లించి తీసు కువచ్చారు. గుండాజీ ఉపవాస దీక్షలతో విగ్ర హాన్ని తయారు చేసినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి ప్రతీ ఏటా కర్ర వినాయకుడికి రంగులు వేసి నిమజ్జనం చేయకుండా ఘనంగా పూజలు నిర్వహిస్తు న్నారు. మార్కెట్‌లో లభించే గణేష్ విగ్రహాన్ని ఈ కర్ర వినాయకుడితో కలిపి ప్రతిష్టించి పూజలు నిర్వహించి ఆ విగ్రహానే నిమజ్జనం చేస్తూ వస్తున్నారు.

11 రోజులు ఉత్సవాలు..

గ్రామంలో కర్ర గణపతి విగ్రహం ప్రతిష్ఠించిన ప్పటి నుంచి ఉత్సవాల సమయంలో 11 రోజుల పాటు ఆలయంలో దత్తాత్రేయ సప్తాహం కొన సాగుతోంది. మధ్యాహ్నం గీతా ప్రవచనం, రాత్రి కీర్తన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాత్రి వేళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం సాయంత్రం నిర్వహించే హారతి కార్య క్రమానికి వందల సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకుని మూడుపులు కడుతు న్నారు.

మాలధారణ..

గ్రామంలోని యువకులు ఐదేళ్లుగా గణపతి దీక్ష లను చేపడుతున్నారు. ప్రత్యేక దుస్తులతో 11 రోజుల పాటు ఒక పూట భోజనం చేస్తూ గణపతి సేవలో నిమగ్నమవుతున్నారు. నిరతరం వరసిద్ధి వినాయక నామ జపం వల్ల తాము కోరుకున్న కోరికలు నేరవేరుతున్నట్లు మాలధారులు చెబుతున్నారు.

ఒకే వినాయకుడు..

వాడవాడలా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టి స్తున్న ప్రస్తుత రోజుల్లో భోసి మాత్రం ఒకే వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి గ్రామస్తు లంతా కలిసి పూజలు నిర్వహిస్తూ ఐక్యతను చాటుతున్నారు. కర్ర వినాయకుడికి పూజలు నిర్వహిస్తుండంతోనే విద్యావంతుల సంఖ్య అధికమవుతూ పట్టభద్రులవుతున్నారని గ్రామ స్తులు నమ్ముతున్నారు. ప్రభుత్వ కొలవుల్లో నియోజక వర్గంలోనే గ్రామానికి ప్రత్యేకత ఉంది. గ్రామంలో ఇంటికో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగు లు ఉన్నారు. ఇక్కడి ప్రజలు వ్యాపారంలోనూ రాణిస్తున్నారు.

భక్తులకు సౌకర్యాలు..

వినాయక ఉత్సవాల్లో నిత్యం వేల సంఖ్యలో వచ్చి దర్శించుకోనున్న భక్తులకు ఇబ్బందులు తలత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ప్రతీ రోజు గ్రామస్తులు, యువకులు అక్కడే ఉండి ఎప్పటికప్పుడు ఏర్పా ట్లను పరిశీలిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు.

కోర్కెలు తీరుతున్నాయి



భోసి గ్రామంలో కొలుదీరిన కర్ర వినాయకుడిని దర్శించుకుంటే కోర్కె లు తీరుతున్నాయి. 11 రోజుల పాటు దీక్షలు చేపట్టి నామస్మరణ చేస్తున్నాం. గణపతి ఉత్సవాల్లో యువకులమంతా ఉపవాస దీక్షలు చేపడుతున్నాం. ఉపవాస దీక్షలో ఒకపూట భోజనం చేసి నామస్మరణ చేస్తున్నాం.

– నాగేష్, భక్తుడు, భోసి


కర్ర వినాయకుడి కృపతో ఉద్యోగాలు

ప్రతి సంవత్సరం గ్రామంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో గణేశ్ కర్ర వినాయకుడిని ఏర్పాటు చేసి పదకొండు రోజులుగా పూజలు నిర్వహిస్తున్నాం. కర్ర వినాయకుడి కృప వలనే గ్రామంలో సుఖ సంతోషాలతో పాటు, ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి వస్తున్నారు. వారికి ఇబ్బందులు కల్గకుండా చూస్తున్నాం.

– పి.నాగనాథ్
ఆలయ కమిటీ చైర్మన్

55 ఏళ్లుగా ఉత్సవాలు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో రాజస్థాన్ సమాజ్ ఆధ్వర్యంలో 55 ఏళ్లుగా వినాయక చవితి వేడుకలు జరుగుతు న్నాయి. మార్వాడీలు ఎంతో వైభవంగా ప్రతి ఏడాది గణపతి నవరాత్రి వేడుకలను నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న హన్మాన్ మందిరంలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి వేదికను అందంగా ముస్తాబు చేస్తారు. తాజా పుష్పా లను బెంగళూరు ఇతర ప్రాంతాలను తెప్పించి వేదిక అలంకరణలో వినియోగిస్తారు. తొలిరోజు నుంచి వినాయకుడి నిమజ్జనం జరిగే రోజువరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రాజస్థాన్, ఢిల్లీ, మధుర తదితర ప్రాంతాల నుంచి కళాకారులను ఆహ్వానించి భాగవతం, రామా యణం వంటి పురాణగాథలు, కథలను చెప్పించి భక్తి పారవశ్యంలో మార్వాడీలు మునిగి తేలుతారు. సాయంత్రం కాగానే రోజువారీగా భజన కార్యక్రమా లను నిర్వహిస్తారు. భజనలకు మార్వాడీల బృందం ఎంతో పేరుగాంచింది.



మార్వాడీలు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం

Selfie with 'మట్టి' గణపతియే స



సాక్షి | Weekend Spe


సర్థక్ జైన్, మంచిర్యాల


నాంవాడే బాలాజీ, ముఖ్ర(కె), ఇచ్చోడ


రాజేశ్వర్‌రావు, లక్సెట్టిపేట


అడిచర్ల చంద్రశేఖర్, బెల్లంపల్లి


మమత, నర్సింగరావు


పోశెట్టి, లక్ష్మణచాంద


సింధుజ, స్నేహ, హడ్గాన్, లోకేశ్వరం


జైన ఆనంద్, వెంకటాపూర్, కాసిపేట, మంచిర్యాల


రాజేందర్, సోన్, నిర్మల్


విజయ్‌కుమార్, కుమారికుంట, ఉట్నూర్


జి. రాజశేఖర్, తాళ్లపేట


జాహ్నవి, కాగజ్‌నగర్


అంగ లోకేశ్‌బాబు, కుర్నపేట, నిర్మల్


ఆడె ప్రియాంక, లింగాపూర్, ఆసిఫాబాద్


తేజ, నెన్నెల, మంచిర్యాల జిల్లా


అభినవ్, దిలావర్‌పూర్, నిర్మల్ జిల్లా


ఏదులపురం హారిక, జన్నారం, మంచిర్యాల జిల్లా


గిరిధర్, జన్నారం, మంచిర్యాల జిల్లా


బిల్ల తిరుపతయ్య, చెన్నూర్


ప్రియానంద్, శాంతినగర్, ఆదిలాబాద్


రామ్మోహన్‌రావు, తహసీల్దార్, కాగజ్‌నగర్



Vinayaka ...నమః

- సెల్ఫీ విత్ ఎకో గణేశ్..
- పెద్ద ఎత్తున మట్టి ప్రతిమల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పూజలు

ఆనాడు పసుపుతో పార్వతమ్మ చేతుల్లో ప్రాణం పోసుకున్న గణనాథుడు.. నేడు మట్టితో రూపుదిద్దుకున్నాడు. విఘ్నాలు తొలగించేందుకు ఇంటింటా కొలువుదీరాడు. పర్యావరణానికి హాని కలగొద్దని ఉమ్మడి జిల్లా ప్రజానీకం చేసిన ప్రయత్నం ఫలించింది. మట్టి ప్రతిమల్ని ప్రతిష్ఠించి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు. మట్టి ప్రతిమలతో ఫొటోలుదిగి 'సాక్షి'కి పంపించారు. అందులో కొన్ని ఫొటోల సమాహారం ఈ వీకెండ్..



అఖిల, ప్రసన్న, వెన్నెల, శ్రుతి, గ్రామం గోసంపల్లి, నిర్మల్ జిల్లా



ఖచ్వాల్ పున్నంచంద్, పాతబస్టాండ్ ఏరియా, చెన్నూర్



కొత్త శ్రీనివాస్ గుప్తా, జన్నారం, మంచిర్యాల జిల్లా



రామకృష్ణ, కుమటం, ముల్కల్ల



కుమారస్వామి, మంచిర్యాల



పడమటింటి దేవేందర్, రవి, ఎంఎం సూపర్‌మార్కెట్, మంచిర్యాల



కానుగుల గంగాధర్, బుధవార్ పేట, నిర్మల్





జక్కుల శ్రీకాంత్, న్యూ బోలం, నిర్మల్

సద్దనపు స్నేహ, చెన్నూర్





రమాదేవి, నిర్మల్



స్నేహ, గ్రామం దహెగాం, సిర్పూర్



సద్విజ, నిర్మల్



రామటెంకి తిరుపతి, నస్పూర్, మంచిర్యాల



పి. నితిన్‌కుమార్, గ్రామం గంగాపూర్, రెబ్బెన



పుల్లూరి రాజబాపు, రెబ్బెన, కన్నెపల్లి



శ్రేయన్, సీసీసీ, మంచిర్యాల



మహేందర్, ఎస్ బాలాజీ, నార్నూర్



సాయిని సత్యనారాయణ, మంచిర్యాల



కొలిపాక శ్రీనివాస్, బెల్లంపల్లి



వరుణ్, మందమర్రి, మంచిర్యాల జిల్లా

రూపం.. ప్రత్యేకం

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో పలుచోట్ల ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పాత బస్టాండ్ ఏరియా తిలక్ స్టేడియం ముఖ ద్వారం ఎదురుగా ప్రధాన రహదారి పక్కన భారీ వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భారీ ఆకృతి కలిగిన ఆ విగ్రహం అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. 12 ఫీట్ల వెడల్పు, 16 ఫీట్ల పొడవు ఉన్న ఆ విగ్రహాన్ని క్రేన్ సహాయంతో ప్రతిష్టించారు. గాండ్రిస్తున్న సింహంపై కూర్చున్న వినాయకుడికి కుడి ఎడమ వైపు శివపార్వతులు ఆశీర్వదిస్తూ ఉండగా తలపై ఉన్న చిరుతపులి కూడా గాండ్రిస్తూ ఉన్న విగ్రహం కనువిందు చేస్తోంది.

కాంట్రాక్టర్ బస్తీలో..

బెల్లంపల్లి కాంట్రాక్టర్ బస్తీలో ఆరున్నర అడుగుల ఎత్తున్న వినాయకుడి విగ్రహాన్ని నెలకొల్పారు. విజయసేన ఆధ్వర్యంలో పూర్తిగా అంతెత్తుతో మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వినాయకుడి విగ్రహానికి సహజసిద్ధంగా అలంకరణ చేయడంతో మరింతగా ఆకట్టుకుంటోంది. విగ్రహం వెనకాల, కుడి ఎడమల పూర్తిగా గడ్డితో అలంకరించి, పైన మట్టి కుండలు కట్టి గడ్డిని చుట్టారు. ఇరుపక్కలా రెండు ఎడ్లబండి గీరెలను ఏర్పాటు చేసి గ్రామీణ వాతావరణాన్ని కల్పించారు.


తిలక్ స్టేడియం ముందు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం


కాంట్రాక్టర్ బస్తీలో మట్టితో తయారు చేసిన విగ్రహం

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా..

దండేపల్లి(మంచిర్యాల): దండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. స్థానిక హన్మాన్ టెంపుల్ సమీపంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి అందులో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. సంఘం ఆధ్వర్యంలో 30 ఏళ్ల నుంచి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఏటా నిర్వహిస్తాం..



సంఘం ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. నవరాత్రి ఉత్సవాల్లో మండప ఏర్పాట్లు మొదలుకొని నిమజ్జన ఏర్పాట్లు, పది రోజుల పాటు నిర్వహించే ప్రతీ పనిలో సంఘ సభ్యులు పాల్గొంటుంటారు. దీంతో ఉత్సవాలను మేం విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ఇకపై ఇదే విధానాన్ని కొనసాగిస్తాం..

– పాతశ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, దండేపల్లి


కెరమెరి(ఆసిఫాబాద్): మట్టి గణపతులు తయారు చేసిన సాంగ్వి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఆకర్శించే ఆకృతులు..


ఆదిలాబాద్: పరుకోటలో జ్యోతిర్లింగాలతో..


చోటాతలబ్‌లో తాళ్లతో ఏర్పాటు చేసిన గణనాథుడు



ఆదిలాబాద్: కోలిపురలో రాక్షసుడితో యుద్ధం చేస్తున్న వినాయకుడు


ఆదిలాబాద్: కోలిపురలో అమ్మతో గణనాథుడి ఆట..


ఆదిలాబాద్: గోపాలకృష్ణ మఠంలో..


ఆసిఫాబాద్: బ్రాహ్మణవాడలో మట్టి గణేషుడు

గణనాథుడి విగ్రహాలు విభిన్న రూపాల్లో ఆకర్శిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన గణేశుడు వివిధ ఆకారాల్లో భక్తులకు దర్శనమిస్తున్నాడు. అమ్మతో ఆటలాడే గణపతి, పార్కులో జారుడు బల్లపై గణపతి, దుక్కి దున్నే రైతు రూపంలో గణపతి, సింహంపై ఆసీనులైన గణపతి, శిరస్సు, పాదాలు మాత్రమే అగుపించే గణపతి విగ్రహాలు వివిధ రూపాల్లో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. వాటిలో కొన్ని మీకోసం..


నిర్మల్‌టౌన్: సోన్‌మండలం కడ్తాల్ గ్రామం పవర్‌యూత్ ఆధ్వర్యంలో..


కడెం(ఖానాపూర్): గంగపుత్ర సంఘ వినాయకుడు


మంచిర్యాల: చింతపండువాడలో భారీ గణనాథుడి విగ్రహం

గుర్తింపులో పొడుస్తున్న పొత్తు!

- హైదరాబాద్‌లో ఇరు సంఘాల నేతల భేటీ !
- గుర్తింపు ఎన్నికల్లో 'చుక్క' గుర్తుపైనే పోటీ

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల ఐక్య పోటీ?

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదిన జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కలిసి పోటీ చేసేందుకు నిర్ణయం జరిగింది. శనివారం ఈ విషయమై హైదరాబాద్‌లో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి నివాసంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు సమావేశమయ్యారు. సమావేశ వివరాలను ఇరు యూనియన్లకు చెందిన నాయకులెవరూ బయటకు వెల్లడించడం లేదు. విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం.. సింగరేణిలో రాబోయే ఎన్నికల్లో అధికార టీఆర్‌ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్‌ను ఓడించేందుకు కలిసి పోటీ చేయడమే ప్రధాన లక్ష్యమని ఇరు యూనియన్లకు చెందిన నాయకులు భావిస్తున్నారు. సంజీవరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో పనిచేస్తున్న సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కలిసి ఏఐటీయూసీకి మద్దతు తెలిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వివరాలను నామినేషన్ల సమయంలో కార్మికులకు వివరించి ఓట్లు అడిగేందుకు ఇరు యూనియన్లకు చెందిన నాయకత్వం అంగీకారానికి వచ్చింది. ఎన్నికల్లో గెలిస్తే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీకి నాయకత్వంలో ఏ యూనియన్‌కు ఎంతెంత వాటా ఇవ్వాల్సి వస్తుందనే విషయాలను మాత్రం నాయకులు బయటకు పొక్కనీయడం లేదు. శనివారం జరిగిన చర్చల్లో ఏఐటీయూసీ తరపున నర్సింహన్, వై.గట్టయ్య, వి.సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ తరపున జి.సంజీవరెడ్డి, బి.జనక్‌ప్రసాద్, బడికెల రాజలింగం, ఎస్.నర్సింహారెడ్డి, త్యాగరాజన్ పాల్గొన్నారు.

పై గుర్తుపైనే రెండు సంఘాలు కలిసి పోటీ చేయాలనుకుంటున్నాయి.

నేడు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ రాక

జీకే ఓసీని సందర్శించనున్న సైన్స్,టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ చైర్ పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు

సింగరేణి(కొత్తగూడెం):

కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంఖని ఓపెన్‌కాస్ట్ (జీకే ఓసి)ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్రీ ఈ నెల 27న సందర్శించకనుందని ఏరియా జీఎం కేవీ రమణమూర్తి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ కమిటీ ఓసీలలో పర్యావరణ పరిరక్షణ పద్ధతులను, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలను పరిశీలిస్తుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణంపై తీసుకుంటున్న చర్యలు తెలుసుకుని పార్లమెంట్‌కు నివేదిక ఇస్తుందన్నారు. కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 20 మంది సభ్యులు సందర్శిస్తారని వివరించారు. అనంతరం కమిటీ ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనుందని తెలిపారు. సింగరేణి సీఎండీ నడిమిట్ల శ్రీధర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఏజీఎం (ఈ అండ్‌ఎం) సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ డి సాల్మన్, డీవైపీఎం కిరణ్‌బాబు పాల్గొన్నారు. ఈ నెల 31న కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం తెలిపారు.



మాట్లాడుతున్న కొత్తగూడెం ఏరియా జీఎం రమణమూర్తి

జేబీసీసీఐ చర్చలు 31వ తేదీకి వాయిదా

సింగరేణి (కొత్తగూడెం): ఈ నెల 24, 25వ తేదీల్లో ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ 10వ సమావేశం అసంపూర్తిగా ముగిసి ఈ నెల 31వ తేదీకి వాయిదాపడింది. రెండురోజులపాటు జరిగిన చర్చల్లో ప్రధానంగా కోలిండియా యాజమాన్యం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ (ఎంజీబీ) 20 శాతం.. మొదటి కేటగిరీ కార్మికుడికి రూ.4,888 పెరుగుదలకు అంగీకరించింది. ఇన్సెంటివ్ 3 శాతం, స్పెషల్ అలవెన్స్ 4 శాతం, హెచ్‌ఆర్‌ఏ 2 శాతం ఇవ్వాలని చర్చలు జరిగినా సయోధ్య కుదరలేదు. సింగరేణిలో కూడా 7 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోలిండియా యాజమాన్యం కోరగా.. జాతీయ కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. ఎల్‌ఎల్‌డీసీ, ఎల్‌టీసీ చెల్లింపులో కూడా ఎటువంటి పురోగతి లేదు. ఈ నెల 28వ తేదీలోపు ఇప్పటివరకు జరిగిన చర్చలపై కోలిండియా యాజమాన్యం ఒక డ్రాఫ్ట్‌ను తయారుచేసి కార్మిక సంఘాలకు ఇవ్వనున్నట్లు తెలిసింది. వీటిపై కార్మిక సంఘాలు పూర్తిస్థాయిలో చర్చించుకుని తమ అభిప్రాయాన్ని తెలియజేయాల్సి ఉంది.

ఆర్‌కే-1ఏ గనిలో విషవాయువు

శనివారం ఉదయం షిఫ్టులో పనుల నిలిపివేత



గనిలోకి దిగేందుకు వెళ్తున్న రెస్క్యూ సిబ్బంది

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని ఆర్‌కే-1ఏ భూగర్భ గనిలో ప్రమాదకర గ్యాస్ వెలువడింది. శుక్రవారం రాత్రి షిఫ్టులో 3వ సీమ్ 21 డిప్ డిస్ట్రిక్ట్‌లో సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది యథా ప్రకారం గ్యాస్ శాంపిల్‌ను సేకరించి పరిశీలించారు. ఆ పనిస్థలంలో 400 పీపీఎం గ్యాస్ ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా 50 పీపీఎం కంటే మించి గ్యాస్ ఉండొద్దు. 400 పీపీఎం ఉన్నట్లు తేలడంతో గని కార్మికులకు ప్రాణాపాయమని సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆ ప్రదేశంలో పనులు బంద్ చేయించారు. కార్మికులను వెనక్కి పంపించివేశారు. శనివారం ఉదయం షిఫ్టును కూడా రద్దు చేశారు. రెస్క్యూ సిబ్బంది గనిలోకి దిగి గ్యాస్ వెలువడిన ప్రాంతంవైపు ఎవరూ వెళ్లకుండా గోడలు కట్టారు. ఎలాంటి ప్రమాదమూ జరగలేదు.

మూడో సీమ్‌లో భారీగా నిల్వలు

ఆర్‌కే-1ఏ గనిలో అపార బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిసింది. దాదాపు మూడు నెలల పాటు ఉత్పత్తి చేసినా తరగని బొగ్గు నిల్వలు ఉన్నట్లు సమాచారం. ప్రమాదకరవాయివు వెలువడడంతో బొగ్గు వెలికితీయకుండా ఆటంకం ఏర్పడింది. కాగా ఏరియా జీఎం రాఘవులు ఉదయమే గని వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జీఎం ఆదేశాల మేరకు స్థానిక, రామగుండం రెస్క్యూ సిబ్బంది గ్యాస్ వెలువడిన చోట గోడ కట్టేందుకు గనిలోకి దిగారు. ఎస్ఓటు జీఎం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ కృష్ణారావు, ఎస్ఓ రాంబరోస్, రెస్క్యూ స్టేషన్ ఇన్‌చార్జి జక్కారెడ్డి తదితరులు పనిస్థలాన్ని పరిశీలించారు.

కోటి మొక్కలు నాటాం

సింగరేణి సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): మూడో విడత హరితహారం కార్యక్రమంలో సింగరేణి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించిందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన రెండేళ్లలో సంస్థ వ్యాప్తంగా కోటి యాభై లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాన్ని జూలై12వ తేదీ నుంచి ఆగస్టు 26వ తేదీ వరకు 46 రోజుల్లో పూర్తిచేశామని పేర్కొన్నారు. విజయవంతానికి కృషిచేసిన అధికారులు, కార్మికులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. సింగరేణి ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయమని పేర్కొన్నారు.

ఏరియా	నాటినమొక్కలు
భూపాలపల్లి	12,3,5000
కొత్తగూడెం	7,50,554
బెల్లంపల్లి	5,92,000
శ్రీరాంపూర్	6,33,014
రామగుండం-1	3,86,000
రామగుండం-2	4,63,000
రామగుండం-3	4,09,000
మణుగూరు	4,60,600
ఇల్లెందు	4,20,660
మందమర్రి	3,65,366
కార్పొరేట్	3,74,127
ఉచితంగా పంపిణీచేసినవి	40,70,000
మొత్తం	1,01,27,811

ఏఐటీయూసీ సత్తా చాటాలి

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): ఎన్నికల్లో అన్ని డివిజన్లలో ఏఐటీయూసీ జెండా ఎగురవేసి, సత్తా చాటాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై. గట్టయ్య అన్నారు. గుర్తింపు సంఘంగా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులకు చేసిందేమీలేదన్నారు. శుక్రవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేసించి ప్రసంగించారు. కార్మికుల పక్షాన పోరాటం చేసే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టం కట్టాలని కోరారు. గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో హక్కులు సాధించామని టీబీజీకేఎస్ నాయకులు చెప్పుకుంటున్నారని, జాతీయ సంఘాలు లేకుండా వారు ఏమి సాధించారో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి వైవీ రావు, నాయకులు జూపాక రాంచందర్, సార రమణయ్య, మర్రి రాజు, మొండయ్య, రఘోత్తం, సాంభవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్‌ను ఆదరించాలి

కాసిపేట(మంచిర్యాల జిల్లా): కార్మికుల వెంట ఉండి ప్రతిపక్షపాత్ర పోషించిన హెచ్‌ఎంఎస్‌ను ఈసారి ఎన్నికల్లో ఆదరించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. శనివారం మందమర్రి ఏరియా కాసిపేటగనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యమని అన్నారు. మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు మూడుసార్లు ఏఐటీయూసీని గెలిపిస్తే ఉన్న హక్కులు పోగొట్టి, ప్రైవేటీకరణకు ఆజ్యం పోసిందని ఆరోపించారు. ఒక్కసారి ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా ఏమీ చేయలేకపోయిందన్నారు. రెండుసార్లు టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే.. గ్రూపులు, అంతర్గత విభేదాలు సృష్టించడం తప్ప కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. అన్ని సమయాల్లో కార్మికుల వెంట ఉన్న హెచ్‌ఎంఎస్‌ను కార్మికులు గెలిపించుకోవాలన్నారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ బోనాల శ్రీనివాస్, కేంద్రకార్యదర్శి జీవన్ జోయల్, నాయకులు మణిరాంసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, నో ముల లక్ష్మణ్, సుదర్శన్ పాల్గొన్నారు.

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): జేబీసీసీఐ ఒప్పందాలు సింగరేణిలో అమలు కావాలంటే సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. శనివారం జీడీకే-11వ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. జేబీ సీసీఐ ఒప్పందాలను అమలు చేయడంలో, మైనింగ్, టెక్నీషియన్, ఎస్‌అండ్‌పీసీ, పారామెడికల్, సాంప్లింగ్ మజ్దూర్ తదితర కార్మికులకు కేడర్ స్కీంలు ఇప్పించడంలో ప్రాతినిధ్య సంఘాలైన హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10వ వేతన ఒప్పందంలో తీవ్ర జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జీ-1 అధ్యక్ష, కార్యదర్శులు టి.నరహరిరావు, మెండె శ్రీనివాస్, పానుగంటి కృష్ణ, యు.కనుకయ్య, జి.మల్లయ్య, పూసాల మొండయ్య, బుర్ర తిరుపతి, సురేష్‌బాబు, మునుకుంట్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – అర్జున్‌రెడ్డి
మయూరి – నేనే రాజు నేనే మంత్రి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
అర్జున్‌రెడ్డి

అలరించిన జానపద కళారూపాలు

మంచిర్యాలఅర్బన్: ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణం లోని జెడ్పీహెచ్‌ఎస్(బాలుర)లో శనివారం జానపద కళారూపాలు ప్రదర్శించారు. భాషా, సాంస్కృతిక శాఖ, జిల్లా పౌరసంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళారూపాలు అలరించాయి. ఒగ్గుకథ, బీర్ల కళారూపాలు, గోత్రల కథ, యక్షగానం, కోలాటాం, సన్నాయిమేళం, జానపద పాటలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు బాలుర క్రీడా మైదానం నుంచి బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా మీదుగా కళకారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలదేవి ముఖ్యఅతిధిగా హాజరుకాగా జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి సంపత్, వివిధ మండలాల నుంచి కళాకారులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న కళాకారులు



యక్షగానం వినిపిస్తున్న కళాకారులు

తల్లిదండ్రుల ఆస్తిలో కూతురుకు హక్కు

- జూనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

లక్సెట్టిపేట: తల్లిదండ్రుల ఆస్థిలో కొడుకుతో పాటు కూతురుకు సమాన హక్కు ఉంటుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వాగేశ్వరి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆస్థిలో కూతుర్లకు హక్కు, తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, ఏపీపీ కిరణ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూంరెడ్డి, శర్మ, రాజారాంరెడ్డి, తిరుపతి స్వామి, సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ రాధకిషన్, శ్రీధర్, ఎస్సై సమ్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి జయరాంరెడ్డి

కేయూలోనే డిగ్రీ కళాశాలలు కొనసాగించాలి

మంచిర్యాలటౌన్: మంచిర్యాల, కుమురంభీం జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కాకతీయ విశ్వవిద్యాలయంలోనే కొనసాగించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనాలోచనతో శాతవాహన యూనివర్శిటీలో కలపాలనే ప్రతిపాదనలు తెరపైకి తీసుకురావడం సరికాదన్నారు. దీంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా, రెండు జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కేయూ అనుబంధంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ తోట రాజేశ్, కన్వీనర్ చిప్పకుర్తి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ చంద్రగిరి నరేశ్, కోకన్వీనర్ అనపర్తి యువరాజు, అధికార ప్రతినిధి మెట్‌పల్లి రంజిత్‌రావు, కోకన్వీనర్ జుమ్మిడి గోపాల్‌రావు, నాగేంద్రప్రసాద్, సల్మాన్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం



నర్సయ్య



రమేశ్

జన్నారం: జన్నారం మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలువేరు నర్సయ్య (మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కందుల రమేశ్ (సీవీఆర్ న్యూస్), ఉపాధ్యక్షుడిగా గడ్డం బానుకిరణ్, కొండపల్లి ప్రశాంత్, కార్యదర్శులుగా నందనకారి రాజలింగు, శ్రీనివాస్, కోశాధికారిగా అమరగొండ సతీశ్‌గౌడ్, ప్రచార కార్యదర్శిగా జాడి వెంకట్, ముఖ్య సలహాదారులుగా పూదరి సత్యనారాయణ, మందపెల్లి కాంతయ్య, ఎంబడి మల్లేశం, కొత్త వేణుగోపాల్‌గుప్తా, గోపాల్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులుగా గాజుల లింగన్నగౌడ్, గుండ పవన్, తాటి శ్రీనివాస్, నల్గొండ రమేశ్, ఎర్ర సంపత్, జమీర్, ప్రసాద్, అజ్మత్, చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

మంచిర్యాలసిటీ: డ్రగ్స్ నిర్మూలించాలని కోరుతూ పట్టణంలోని కార్మల్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ కొనసాగిన ర్యాలీలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ర్యాలీని ఎక్సైజ్ ఎస్సై దిలీప్ ప్రారంభించారు.

ఆర్మీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

శ్రీరాంపూర్: ఆర్మీ ఉద్యోగాల కోసం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత దేహదారుడ్య, రాత పరీక్ష శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం(పర్సనల్) చిత్తరంజన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1 నుంచి కరీంనగర్‌లో నిర్వహించే ఆర్మీ ర్యాలీ కోసం సెప్టెంబర్ 2 నుంచి అక్టోబర్ 16 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారని వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న వారికి సింగరేణి ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్మికుల, రిటైర్డ్ కార్మికుల, భూ నిర్వాసితుల కుటుంబాల్లోని యువకులకు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్సనల్ డిపార్టుమెంట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు

మంచిర్యాలటౌన్: ఛత్రపతి సాహు మహరాజ్ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బీపీ మండల్ 99వ జయంతి వేడుకలు పట్టణంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా జరిపారు. సమితి అధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడి హక్కుల కోసం మండల కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందన్నారు. మండల్ సిఫార్స్ చేసిన 40 అంశాల్లో కేవలం ఒకటి మాత్రమే అమలైందని, మిగిలిన 39 అంశాలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు చిట్యాల విక్రమ్, పట్టణ అధ్యక్షుడు పడాల రవీందర్, ఉపాధ్యక్షుడు చెలికల శ్రావణ్ యాదవ్, స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కుడుదుల శ్రీనివాస్, జాగృతి యూత్ రాష్ట్ర నాయకుడు కందుల ప్రశాంత్, సింగరేణి కార్మిక బిడ్డల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్ పాల్గొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

లక్సెట్టిపేట: ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు విమర్శించారు. మండలంలోని వెంకట్రావుపేటలో శనివారం నిర్వహించిన గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యల్ని ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చిప్పకుర్తి స్వరూప కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా నాయకురాలు సురేఖ, మండల నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, వెంకటస్వామిగౌడ్, రంజిత్, రాజు, సత్తయ్య, వెంకటేశ్, రాయలింగు, రంజాన్, కిష్టయ్య పాల్గొన్నారు.

Zone Guide

అప్రోచ్ రోడ్డు కోసం రేపు పాదయాత్ర

మంచిర్యాలసిటీ: మందమర్రి మండలం క్యాతనపల్లి రైల్వే వంతెన అప్రోచ్‌రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ రేపు క్యాతన్‌పల్లి నుంచి కలెక్టరేట్ వరకూ పాదయాత్ర చేపట్టినట్లు బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రొడ్డ మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాదయాత్రలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నేడు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పట్వర్ధన్, వామన్‌రావు శనివారం ఒక ప్రకనటలో తెలిపారు. 'నా గీత ప్రస్థానం' అనే అంశంపై గొల్లపల్లి రాంకిషన్ కవితా గోష్టి ఉంటుందని వెల్లడించారు. సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

29న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

మంచిర్యాలటౌన్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న పట్టణ యువతీ, యువకులకు ఈనెల 29న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐకేపీ భవనంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

రేపు కేజీబీవీ ఉపాధ్యాయుల ధర్నా

మంచిర్యాలసిటీ: కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టినట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు టి.శాంతికుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాకు అన్ని కేజీబీవీల ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు ట్రేడ్స్‌మెన్ల సమావేశం

శ్రీరాంపూర్: మందమర్రి, శ్రీరాంపూర్ డివిజన్లలోని ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్ల సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాదవ్, బ్రాంచీ సెక్రెటరీలు కొట్టె కిషన్‌రావు, ఎస్కే బాజీసైదా తెలిపారు. శనివారం గనులపై ట్రేడ్స్‌మెన్లను కలుసుకుని మాట్లాడుతూ నర్సయ్య భవన్‌లో నిర్వహించే సమావేశంలో ప్రధాన సమస్యలైన క్యాడర్ స్కీం, చార్జీ అలవెన్సు, సర్ఫేస్ సూటబుల్ వంటి వాటిపై చర్చించనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి డి.శేషయ్య హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇందన్‌పల్లి బీట్ అధికారిగా కిరణ్

జన్నారం: జన్నారం అటవీ డివిజన్‌లోని ఇందన్‌పల్లి రేంజ్, ఇందన్‌పల్లి బీట్, కలమడుగు ఇన్‌చార్జి బీట్ అధికారిగా కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు రేంజ్ అధికారి దాముక రాజరావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ పని చేసిన సత్యనారాయణ ఇటీవల సస్పెండ్ కావడంతో స్ట్రైకింగ్ ఫోర్స్‌లో పని చేస్తున్న బీట్ అధికారి కిరణ్‌కు బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?

బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) పెట్టుబడిదారులు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివృత్తివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జీ.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహావీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) అఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కొని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



సాక్షి
మంచిర్యాల | ఆదివారం |
ఆగస్టు | 27 | 2017

చెట్టు కింద పిల్లలను ఆడిస్తున్న ముసలమ్మ



వసివాడుతున్న బాల్యం

అమ్మనాన్నల ప్రేమకు నోచుకోలేకపోతూ.. ఆటపాటల్లేని వాతావరణానికి చేరువవుతూ.. ఆరోగ్యానికి, ఆనందానికి దూరమవుతూ.. దుర్భర జీవితాల్ని పసిప్రాయంలోనే చవిచూస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివి. తల్లిదండ్రులు పనులకు వెళ్తే వారి పిల్లల బాల్యం ఇలా చెట్ల కింద గడుస్తోంది. వారి ఆలనాపాలనను ఇంటి వద్దే ఉండే వృద్ధులు చూస్తున్నా.. పేదరికపు విష వలయంలో బాల్యం వసివాడుతోంది. నిర్మల్ జిల్లాకేంద్రంలోని ఈద్గా వద్ద గల పాత ఇనుప దుకాణం సమీపంలో కనిపించిందీ దృశ్యం.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

మాటల యుద్ధం

- 'కాళేశ్వరం ప్రాజెక్టు' ప్రజాభిప్రాయ సేకరణకు పోలీసుల భారీ బందోబస్తు
- అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం
- టీఆర్ఎస్ సభనా...: కాంగ్రెస్
- చట్టవిరుద్ధంగా ప్రాజెక్టు : సీపీఐ
- పనులు ప్రారంభించాక ప్రజాభిప్రాయ సేకరణా...: టీడీపీ
- రైతు సంక్షేమమే లక్ష్యం : టీఆర్ఎస్
- గోదావరి పరీవాహక ప్రాంతాలకు నీరందించాలి : రైతు సంఘాలు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్



కాంగ్రెస్ పార్టీ నాయకుడి అరెస్టు



అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల వాగ్వాదం

జైపూర్(చెన్నూర్): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శనివారం జైపూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం సాగింది. పోలీసుల భారీ బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమ కేంద్రం దిగువన కాళేశ్వరం మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మించి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని మళ్లించడానికి మేడిగడ్డ–శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్యన అన్నారం వద్ద ఒక ఆనకట్ట(బ్యారేజీ), సుందిళ్ల వద్ద మరో ఆనకట్ట(బ్యారేజీ) నిర్మించనున్నారు. చెన్నూర్ మండలం అన్నారం బ్యారేజీలో సుందరశాల, నర్సక్కపేట, పోక్కురు, బీరెల్లి, నాగాపూర్ గ్రామాల రైతులు 471 ఎకరాలు నష్టపోతున్నారు. జైపూర్ మండలం రొమ్మిపూర్–సుందిళ్ల వద్ద మరో బ్యారేజీ నిర్మాణంలో రొమ్మిపూర్, కిష్టాపూర్, కుందారం, బెజ్జాల, షెట్‌పల్లి గ్రామాల రైతులు 332 ఎకరాలు కోల్పోతున్నారు. దీంతో కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ అధ్యక్షతన చెన్నూర్, జైపూర్ మండలాల ముంపు గ్రామాల రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ముందుగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్‌రెడ్డి వివరించారు. పర్యావరణ పరిరక్షణ, శిక్షణ పరిశోధన సంస్థ(ఈపీటీఆర్ఐ) చేసిన అంశాలను షెక్‌అల్లావల్లి వివరించారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుండా మల్లేశ్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎంత సహనం పాటిస్తే అంతమంచిదని గత తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు వివరాలను విరించారు. ప్రభుత్వం చట్టవిరుద్ధగా ప్రాజెక్టులు నిర్మించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ నాయకులు అడ్డు తగిలారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పనులు ప్రారంభించి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడం సరికాదని అన్నారు. ఇందారం ఓసీపీకి ప్రజాభిప్రాయసేకరణ లేకుండానే అనుమతి ఇచ్చారని, అధికార పార్టీ నాయకుల మద్దతుతో కొంత మంది రైతులకు ఎక్కువ పరిహారం కొంతమందికి తక్కువగా ఇచ్చారని తెలిపారు. దీంతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనపై మాటల యుద్ధానికి దిగారు. పోలీసులు జోక్యం చేసుకుని విషయాన్ని సద్దుమనిగేలా చేశారు. ముంపుగ్రామాల రైతులు లేకుండా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడం విడ్డూరంగా ఉందని, ఇది ప్రజాభిప్రాయసేకరణా.. లేక టీఆర్ఎస్ సభనా అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి రామగిరి శ్రీపతి ప్రశ్నించారు. దీంతో టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణ నెలకొనడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అధికారులు తక్కువ సమయం ఇవ్వడంపై అధికార, ప్రతిపక్ష నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, ఇక్కడి రైతులకు బహుళప్రయోజనం చేకూరుతుందని, కొంతమంది రైతులు భూములు నష్టపోతున్నప్పటికీ ఎక్కువ శాతం మంది రైతులకు లాభం కలుగనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించిన తర్వాత ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడం, ముంపుగ్రామల రైతులు లేకుండా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడాన్ని పలువురు ఖండించారు. శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, ప్రాజెక్టుకు తీసుకోగా మిగిలిన కొద్దిపాటి భూములనూ తీసుకోవాలని, పైపులైన్ నష్టపరిహారం చెల్లించాలని పలువురు కోరారు. మంచిర్యాల డీసీపీ జాన్‌వెస్లీ, జైపూర్ ఏసీపీ కవిత నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రజాభిప్రాయసేకరణను విజయవంతం చేసిన రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులకు కలెక్టర్ కర్ణన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, ఆర్డీవో శ్యామలదేవి, కాలుష్యనియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భిక్షపతి, ఆయా మండలాల తహసీల్దార్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. జైపూర్ జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల రాజ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీ సభ్యుడు మంతెన లక్ష్మణ్, ఎంపీపీ అధ్యక్షురాలు మెండ హేమలత, చెన్నూర్ సర్పంచ్ సాధనబోయి కృష్ణ పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వడం లేదు..



మాది కుందారం గ్రామం మా అమ్మపై నాలుగు ఎకరాల పొలం ఉంది. సుందిళ్ల బ్యారేజీలో పొలాన్ని నష్టపోతున్నాం. అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నష్టపరిహారం చెల్లించాలని జక్కం శ్రీలత ఆవేదన వ్యక్తం చేసింది. కలెక్టర్, ఆర్‌డీవోకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు, పోలీసులు చెప్పినా వినిపించుకోలేదు. మాట్లాడే అవకాశం ఇవ్వండి అంటూ పట్టుబట్టడంతో పోలీసులు అక్కడి నుంచి ఆమెను తరలించారు. కాగా వారికి సంబంధించి టైటిల్‌క్లియర్ లేక కేసు కారణంగా నష్టపరిహారం ఇవ్వలేదని ఆర్‌డీవో శ్యామలాదేవి తెలిపారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు..



రైతులు ప్రాజెక్టులను స్వాగతిస్తున్నారని కిందిస్థాయిలో జరిగే లోపాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. కిందిస్థాయి అధికారులు రైతులు సమస్యలు పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం చేయకూడదు.– **చేకూర్తి సత్యనారాయణరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు**

చట్టవిరుద్ధంగా ప్రాజెక్టులు..



ప్రభుత్వం గైడ్‌లైన్స్ పాటించకుండా చట్టవిరుద్ధంగా ప్రాజెక్టు నిర్మించడం సరైన పద్ధతి కాదు. ఏదైనా ప్రాజెక్టు నిర్మిస్తే ముందుగా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలి. మేడిగడ్డ పాజెక్టు ఎత్తు తగ్గించడం సరికాదు. భూములు నష్టపోతున్న రైతులకు రూ.20లక్షల నష్టపరిహారంతోపాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి

– గుండా మల్లేశ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు


రైతులు లేకుండా ఎందుకు..



రైతుల భూములు తీసుకుని ఒక పక్క పనులు చేస్తూ ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడం ఎందుకు. రైతులు లేకుండా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడాన్ని ఖండిస్తున్నాం. ఇందారం ఓపెన్‌కాస్టు విషయంలో కూడా ప్రజాభిప్రాయం ఆమోదం పొందకుండానే ఇప్పుడు ఓపెన్‌కాస్టును ప్రారంభిస్తున్నారు. భూములు నష్టపోతున్న రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలి.

– సంజయ్‌కుమార్, తెలుగు యువత రాష్ట్రకార్యదర్శి


ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు..



బీజేపీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ముందుగా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాల్సింది. ఎస్టీపీపీ విషయంలో భూనిర్వాసితులకు తీరని అన్యాయం జరిగింది. ఉద్యోగాలు ఇస్తామని చెప్పినప్పటికీ నేటికీ భూనిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు లభించలేదు.

– మల్లారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ఇక్కడి రైతులకే నీళ్లు ఇవ్వాలి..



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం వల్ల రైతులకు ప్రయోజనం జరుగుతుంది వాస్తవమే కానీ పక్క ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని హైదరాబాద్‌కు తరలిస్తారు. కానీ ఇక్కడి రైతులకు ఇవ్వరు. ఉత్తర తెలంగాణ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంత రైతులకు ముందు నీళ్లు ఇచ్చిన తర్వాత రాష్ట్రం అంతటా తరలించాలి. **– ముడిమడుగుల మల్లన్న, రైతు సంఘం అధ్యక్షుడు**

సీపీఎస్ రద్దు చేయాలి

మంచిర్యాలసిటీ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి న్యాయం చేయాలని శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జాక్టో స్టీరింగ్ కమిటీ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయుల వేతనాల్లో కోత విధించిన నిధులు కూడా ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. వేతనాల్లో నుంచి వసూలు చేసిన నిధులు ఎంత జమ అయ్యాయి, వాటికి వడ్డీ ఎంత జమ అయ్యిందో కూడా తెలియక ఆందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు. పాత విధానాన్ని అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శంకర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, బి.జగన్, రాజగట్టయ్యా, శ్రీనివాసులు, రాజయ్య పాల్గొన్నారు.

పగలే వెన్నెల..



పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపం

భీమారం: భీమారం మండల కేంద్రంలో రాత్రి వెలుతురు ఇవ్వాల్సిన వీధి ధీపాలు పగలు కూడా వెలుగు తున్నాయి. దీని ద్వారా లైట్లు తొందరగా కాలిపోవడమే కాకండా గ్రామపంచాయితీ కి విద్యుత్తు బిల్లు ఎక్కువ వస్తుంది .

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

స్పిన్నర్స్‌పై చిన్నారుల మోజు

- పెరుగుతున్న క్రేజీ
- డీజే సినిమాతో వెలుగులోకి..
- అనుకరిస్తున్న విద్యార్థులు
- ఉరకలేస్తున్న ఉత్సాహం
- ఆసక్తి పెంచుతున్న క్రీడ



స్పిన్నర్లతో ఆడుకుంటున్న చిన్నారులు



స్పిన్నర్ తిప్పుతున్న యువకుడు

చెన్నూర్: యువతపై రోజు రోజుకు సినిమా ప్రభావం ఎక్కువ అవుతుంది. అనాదిగా సినీ అభిమానులు హీరోలు ఎలాంటి వాహనాలు, డ్రెస్‌లు, , కటింగ్‌లు, డైలాగ్‌లను అనుకరణ లాంటివి సామాన్యంగా మనం చూస్తూ ఉంటాం. ఇటీవల వచ్చిన డీజే సినిమాలో హీరో అల్లు అర్జున్ స్పిన్నర్‌ను తిప్పుతూ దర్శనం ఇచ్చాడు. ఇంకేం ఉంది ఆ మరునాటి నుంచి మన లోకల్ హీరోలను స్పిన్నర్లతో ఆటలు మొదలు పెట్టారు. ప్రస్తుతం చిన్నారుల నుంచి యువత వరకు స్పిన్నర్లతో దర్శనం ఇస్తున్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల నుంచి కళాశాల విద్యార్థుల వరకు స్పిన్నర్లతో ఆటుకుంటున్నారు.

జోరుగా సాగుతున్న వ్యాపారం..

ఎంతో కాలం నుంచి మార్కెట్‌లో స్పిన్నర్లు ఉన్నప్పటికి వీటి వినియోగం తక్కువగా ఉండేది. డీజే సినిమాలో హీరో ఉపయోగించిన తర్వాత స్పిన్నర్ల వ్యాపారం జోరుగా సాగుతుందని వ్యాపారులు అంటున్నారు. చిన్నారులు ఒకరిని చూసి మరోకరు కోనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో వివిధ రకాల స్పిన్నర్లు లభిస్తున్నారు. ఇందులో 5 నుంచి 6 రకాల స్పిన్నర్లు ఉన్నాయి. ఒక్కో స్పిన్నర్‌కు రూ. 100 నుంచి 200 ధర పలుకుతుంది.

స్పిన్నర్లతో ఏకాగ్రత

స్పిన్నర్లను చేతి వేళ్లపై తిప్పడం ఈ స్పిన్నర్ల స్పెషాలిటీ. విద్యార్థులు స్పిన్నర్లను ఎక్కువ సమయం కింద పడకుండా వేళ్లపై తిప్పేందుకు ప్రయత్నం చేస్తుంటారు. ఇలాంటి ఆటలపై విద్యార్థులు ఎక్కువ దృష్టి సారిస్తుంటారు. దీంతో విద్యార్థులు, యువతలో ఏకాగ్రత పెరుగుతుందని వైద్యులు అంటున్నారు.

29 నుంచి ఎస్సీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

చెన్నూర్: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 29 నుంచి ఎస్సీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేముల మల్లేశం తెలిపారు. దరఖాస్తు దారులు ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. ఈ నెల 29న గంగారం, కొమ్మెర, పోక్కూర్, 30న చింతలపల్లి, కత్తరశాల, అంగ్రాజుపల్లి, దుగ్నెపల్లి, సుందరశాల, 31న చెన్నూర్‌లో సెప్టెంబర్ 5న అస్నాద్, చాకెపల్లి, నాగాపూర్, సోమన్‌పల్లి గ్రామ పంచాయతీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కిష్టంపేటలో దోమలమందు పిచికారీ

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలో శనివారం దోమల మందును పిచికారీ చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి మాధవ్ తెలిపారు. వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీరు ఖాళీ ప్రదేశాల్లో నిలిచి దోమలు వృద్ధి చెందకుండా అలాగే మురికి కాలువల వద్ద దోమల మందును పిచికారీ చేయించారు.

చలో కలెక్టరేట్‌కు తరలిరండి

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరుముల్ల పోషం కోరారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి అన్నివర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారి వేణుగోపాల్, రమేశ్, పూర్ణచందర్, కోలశ్రీనివాస్, అశోక్, బత్తుల నరేష్, ఆర్నె సతీశ్, కళాధర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

కొలువుదీరిన గణనాథులు



చెన్నూర్‌రూరల్: కొలువుదీరిన వినాయకుడు



భీమారం: భజన చేస్తున్న భక్తులు



కోటపల్లి: గిరిజన ఆశ్రమ పాఠశాలలో..



మందమర్రి: పూజలు చేస్తున్న విప్ ఓదెలు



మందమర్రి: మట్టి విగ్రహాల పంపిణీ



భీమారం: భీమారంలో మట్టిగణపయ్య

చెన్నూర్‌రూరల్/భీమారం/మందమర్రి/కోటపల్లి: బొజ్జగణపతులు వాడవడలా కొలువుదీరారు. రంగురంగుల కళలతో భక్తులను ఆకర్షిస్తున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శుక్రవారం వినాయక చవితి సంబరాలు మిన్నంటాయి. భక్తుల కోలాహలం మధ్య గణపయ్య డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి మందిరాల్లో సేవలందుకుంటున్నాడు. తొమ్మిదిరో జులపాటు భక్తుల పూజలందుకుని నిమజ్జనానికి వెళతాడు. ఇక నవరాత్రుళ్లు పిండివంటలు, పులిహోర,చక్రపొంగళి వంటి వంటకాలతో భక్తులను దీవించి వారి కోర్కె లను తీరుస్తాడు. గణపయ్య కోసం భక్తులు చేసే పూజలను అందుకుని వారి కానుకలను పుచ్చుకుని సంతోషిస్తాడు. అన్ని దేవుల్లో ఆదిదేవుడిగా పేరొందిన గణపయ్యకు ఘనమైన పూజలు చేయనున్నారు.





నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00



నడవడానికి వీలు లేకుండా ఉన్న రోడ్డు

అధ్వానంగా రోడ్డు

భీమారం: భీమారం లో నిర్మించిన గొల్లవాగు ప్రాజెక్ట్ నుంచి పొలాలకు నీరుఅందిచేందుకు నిర్మించిన ప్రధాన కాలువ కు ఆనుకొనినిర్మించిన మట్టి బురదమయంగా మారింది.దీనితో నడవలేక చుట్టూతిరిగి వెళ్లాల్సి వస్తోంది.కాలువ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన రోడ్డు సక్రమంగా నిర్మించక పోవడంతోనే ఇబ్బందులు పడుతాన్నామని అంటున్నారు.

నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

మందమర్రిరూరల్: మండలం లోని ప్రజలంతా గణపతి నవరాత్రి మహోత్సవాలను భక్తి శ్ర ద్ధలతో ప్రశాంతంగా జరుపుకో వాలని పట్టణ ఎస్సై ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ స్టే షన్ పరిధిలో నూట నలభై మం డపాలకు క మిటీ సభ్యులు అనుమతులు తీసుకున్నారన్నారు. శుక్రవారం మండపాల్లో గణనాథులు కొలువుదీరారని ప్రతి మండప నిర్వాహకులు తమకు సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్‌లో తెలియపర్చాలన్నారు.

రంగులు మారుస్తున్న కార్మిక సంఘాలు

మందమర్రి: కల్యాణిఖని ఓపెన్‌కాస్టును వ్యతిరేకిస్తూ ఎర్రగుంటపల్లె గ్రామస్తులు చేసిన దీక్షలకు మద్దతు పలికి ఓసీ రద్దు అయ్యే వరకు అండగా ఉంటామని చెప్పిన రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు నిన్నటికి నిన్న ఓపెన్ కాస్టు ప్రారంభోత్సవంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ఊసరవెల్లి రంగులు మార్చారని ఓసీ వ్యతిరేక కమిటీ కన్వీనర్ గాదనవేణి బుచ్చయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణిఖని ఓపెన్‌కాస్టుతో ఎర్రగుంటపల్లె, దుబ్బగూడెంతో పాటు చుట్టు పక్కల గ్రామాలు విధ్వంసానికి గురవుతాయని పచ్చని పల్లెలు బొందలగడ్డలుగా మారుతాయని గ్రామస్తులు చేస్తున్న దీక్షలు 834 రోజులుగా జరుగుతున్నాయని తెలిపారు. హైకోర్టు ప్రజల అభీష్టాలకు వ్యతిరేకంగా బలవంతంగా భూములను బలవంతంగా తీసుకోవద్దని ఉత్తర్వులు ఇచ్చినప్పటికి సింగరేణి యాజమాన్యం బేఖాతర్ చేసిందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఓపెన్ కాస్టులు తవ్వుతూ అరాచకం సృష్టిస్తుందని చెప్పిన సీపీఐ, కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాలు ఓపెన్‌కాస్టు ప్రారంభోత్సవంలో పాల్గొని దీక్షలు చేస్తున్న గ్రామస్తులను నమ్మించి మోసం చేశాయని విమర్శించారు.

బీకాం విద్యార్థులకు కామర్స్ సెమినార్

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలో బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆదాయపు పన్ను, వ్యవసాయ ఆదాయం అనే అంశాలపై శనివారం కామర్స్ అధ్యాపకుడు కాంపల్లి శంకర్ సెమినార్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై విశ్లేషించారు. ఈ సెమినార్‌లో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గోపాల్, కామర్స్ విభాగ అధిపతి నారాయణ, అధ్యాపకులు తిరుపతి, అరవింద్, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని అంగ్రాజ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. పాఠశాలలో మొత్తం 42 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. 17 ఏళ్లలోపు పిల్లలకు తప్పకుండా ఎంఆర్ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెవ్వ సువర్ణ, పాఠశాల హెచ్‌ఎం చిట్ట సత్యనారాయణ, హెచ్ఈవో జగదీశ్, ఏఎన్ఎంలు విమల, అనసూర్య, శంకరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే ఫ్లైఓవర్‌పై పెల్లుబికుతున్న ఆందోళన

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ రైల్వే ఫ్లెఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై నిరసనలు పెల్లుబికుతున్నాయి. ఇన్నాళ్లు వినతిపత్రాలతో కదలిక వస్తుందని నిరీక్షించిన ప్రజలు కలెక్టరేట్ ముట్టడికి తరలనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. అక్షరాల 35 కోట్ల నిధులు కూడా విడుదల చేసింది. క్యాతన్‌పల్లి గ్రామ పంచాయతీ ప్రాంతంలో నిర్మించాల్సి ఉన్న ఈ ఫ్లెఓవర్‌కు మొత్తం 8 ఎకరాల 20 గుంటల ప్రైవేట్ భూమి అవసరం పడుతుండగా మిగిలింది రైల్వే శాఖ భూమి ఉంది. మొత్తం 11 వందల మీటర్ల పొడవున బ్రిడ్జి నిర్మించడానికి అంచనా వేశారు. ప్రస్తుతమున్న రైల్వే లైన్ నుంచి అటు ఇటూ 550 మీటర్ల పొడవున బ్రిడ్జి నిర్మానం చేపట్టాల్సి ఉంది. కాగా రైల్వే శాఖ మాత్రం సకాలంలో స్పందించి ట్రాక్‌పై బ్రిడ్జిని ఇప్పటికే పూర్తి చేసింది.



గేటు పడడంతో నిలిచిపోయిన వాహనాలు

రేపు కలెక్టరేట్ ముట్టడి..

నాలుగేళ్లుగా బ్రిడ్జి నిర్మాణం జరుగటంలేదన్న ఆక్రోశంతో ఉన్న ప్రజలు సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మంచిర్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్తున్నారు. బీజేపీ నాయకుల నేతృత్వంలో ఈ కార్యాచరణకు రూపకల్పన చేశారు.

విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

చెన్నూర్: విద్యారంగాభివృద్ధి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం 70 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసిన ఘనత ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘానికే దక్కుతుందని ఎస్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు బి. శంకర్‌గౌడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎస్టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో నిర్వహించే 70 వసంతాల ఉద్యమోత్సవ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భీంరావు, జిల్లా కార్యదర్శి నాగేందర్‌గౌడ్, జిల్లా నాయకులు మల్లేశ్, సతీశ్‌కుమార్, కృష్ణ, శంకరయ్య, రాజ్‌కుమార్, సునీత పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మందమర్రిరూరల్: మండలంలోని గ్రామాలన్ని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా చేసేందుకు మండల స్థాయి అధికారులంతా కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమారు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండలాభివృద్ధి సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈజీఎస్ ఏపీవో రజియా, ఐకేపీ ఏపీఎం రాజ్ కుమార్ కార్యాలయ కార్యనిర్వాహకుడు బాలకిషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

Zone Guide

రేపు గణిత ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం గణితం బోధించే ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్సు సమావేశం నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం కె.రాధాకృష్ణమూర్తి తెలిపారు.చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాల గణితం బోధించే ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మూడు మండలాల గణిత ఉపాధ్యాయులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

దరఖాస్తులు చేసుకోండి

భీమారం: భీమారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలో నిర్వహించే ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులను ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వైద్య రాధాకృష్ణ కోరారు. సెప్టెంబర్ 4వ తేదీ లోపు అపరాధ రుసుం లేకుండా 14 వ తేదీ వరకు అపరాధ రుసుంతో మీ సేవా కేంద్రంలో ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

1లోగా వివరాలు నమోదు చేసుకోవాలి

చెన్నూర్‌రూరల్: మండలంలో నిర్వహించిన రైతు సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేయించుకోని రైతులు సెప్టెంబర్ 1లోగా తమ పూర్తి వివరాలు నమోదు చేయించుకోవాలని ఏవో ప్రేమ్‌కుమార్ తెలిపారు. తమ ఆధార్‌కార్డు, పహానీ, ఇతర వివరాలతో చెన్నూర్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

రోగులకు పండ్లు పంపిణీ

చెన్నూర్: పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో బీసీ మండల్ 99వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కృష్ణ చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణీ చేశారు. బీసీల జాతీయ మహానీయుడు బీసీ మండల్ బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు తాటికొండ సురేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తనుగల రవికుమార్, నాయకులు కృష్ణ, నిమ్మల శ్రీకాంత్, మహేశ్, నాగరాజు, వినోద్, శేఖర్, రమేశ్, ఆశోక్, తిరుపతి, నవీన్, రాజు పాల్గొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

కోటపల్లి: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిలలందరికీ మీజిల్స్ వ్యాక్సిన్ వేయించాలని సర్వే లెన్స్ మెడికల్ ఆఫీసర్ వివేక్ పరదేశీ, ఆశోక్ అన్నారు. కోటపల్లి మండలకేంద్రంలో గురువారం మీజిల్స్ వ్యాక్సిన్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు వారాల పాటు టీకాలు వేస్తారని, వాటిని తప్పనిసరిగా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. అనంతరం సిబ్బందికి వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించి సిబ్బంది టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ పుట్ట సత్తయ్య, హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సులోచన, రాజమణి పాల్గొన్నారు.



పందుల సంచారాన్ని నివారించాలి





బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ బెల్లంపల్లిబస్తీలో పందుల సంచారం అధికంగా ఉంది. రేయింబవళ్లు పందులు ఇళ్ల పరిసరాలు, వీధులలో పెద్ద ఎత్తున సంచరిస్తున్నాయి. గుంపులు గుంపులుగా ఇళ్లలోకి వస్తుండటంతో మహిళలు, చిన్నారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ పట్టించుకోవడం లేదు. వీటి బెడదను ఇప్పటికైనా నివారించి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి.

– రాజు, బస్తీవాసి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

కొలువుదీరిన గణనాథుడు

నియోజకవర్గవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోనూ వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి గణనాథుడిని ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజల మధ్య వినాయక చవితిని భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు. పలుచోట్ల భారీ విగ్రహాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రత్యేకత చాటుకున్నారు.



బెల్లంపల్లి: టేకులబస్తీలో కొలువుదీరిన లంబోదరుడు



బెల్లంపల్లి: రాంమందిర్ కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు



వేమనపల్లి: విగ్రహాన్ని మండపం వద్దకు తీసుకెళ్తున్న భక్తులు



తాండూర్: భారీ గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



భీమిని: జన్కాపూర్‌లో కొలువుదీరిన గణనాథుడు



కాసిపేట: పల్లంగూడలో పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలి

- డీసీపీ జాన్‌వెస్లీ

బెల్లంపల్లి: గణపతి నవరాత్రి వేడుకలు భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని మంచిర్యాల డీసీపీ జాన్‌వెస్లీ సూచించారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండపాలలో రాత్రిపూట తప్పనిసరిగా ఇద్దరు వ్యక్తులు కాపలా ఉంచాలని తెలిపారు. జనమైత్రీ పోలీసులు రోజుకు రెండు సార్లు మండపాలను సందర్శించి పరిస్థితులు తెలుసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులకు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. సమావేశంలో వన్‌టౌన్, టూటౌన్ ఎస్‌హెచ్‌వోలు నాగరాజు, సురేష్, తాండూర్ సీఐ జనార్ధన్‌రెడ్డి, ఎస్సై గంగరాజగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ జాన్‌వెస్లీ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

వేమనపల్లి: మండల కేంద్రానికి చెందిన ఎల్లెల హన్మంతు, బొమ్మెనకు చెందిన జి.రాజన్న గత మూడు నెలల క్రితం అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. వారికి ఆర్థిక సాయంగా సీఎం సహాయ నిధి నుంచి రూ.8వేలు, రూ.60వేలు చొప్పున మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ కోళి వేణుమాధవ్, సర్పంచ్ ఇందిరా, టీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, దొంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

డిగ్రీ కళాశాలలు కేయూలోనే కొనసాగించాలి

తాండూర్: జిల్లాలోని డిగ్రీ, పీజీ కళాశాలలను కాకతీయ యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగించాలని స్థానిక విద్యాభారతి కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్శిటీలో కలిపే ఆలోచన విరమించుకోవాలని కోరుతూ శనివారం తహసీల్దార్ రామచంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. శాతవాహన యూనివర్సిటీలో కలపడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, న్యాక్ గుర్తింపు లేకపోవడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

న్యూస్ బాక్స్

పాఠశాలల్లో ఎంఆర్ టీకాలు



లంబాడితండాలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కాసిపేట: మీజిల్స్–రూబెల్ల(ఎంఆర్) టీకాలు శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు వేశారు. మండల వైద్యాధికారి రవికుమార్, డాక్టర్ నేహ ఆధ్వర్యంలో గ్రామాలలో తిరుగుతూ టీకాలు వేశారు. వ్యాక్సినేషన్ వంద శాతం విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

గోల్‌బంగ్లా బస్తీలో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధి 7వ వార్డు గోల్‌బంగ్లా బస్తీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో వైద్యుడు రాఘవకుమార్, వార్డు కౌన్సిలర్ ఎస్‌కె.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

లోకల్ వాయిస్

వేతనం ఇప్పించాలి



భీమిని: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ గ్రామపంచాయతీ లింగాల వాగు ప్రాజెక్టు నిర్మించినప్పటి నుంచి విధులు నిర్వహిస్తున్నాం. గత 15 సంవత్సరాలుగా నీరటిగా పని చేస్తున్నా. కానీ ఎలాంటి ప్రభుత్వ వేతనం అందడం లేదు. ప్రాజెక్టు కింద ఉన్న పంట పొలాల్లోని దయ గల రైతులు ఇచ్చే కుంచడో, మానడో వడ్లతో జీవనం సాగిస్తున్నాను. ప్రభుత్వం నుంచి వేతనం అందేలా చూడాలి.

– పొలగాని మొండి, నీరటి, టేకులపల్లి

కరెంట్ కష్టాలు తీర్చండి



భీమిని:కన్నెపల్లి మండలంలో నూతనంగా ఏర్పడిన కుర్మగూడలో కరెంట్ కష్టాలు బాగా ఉన్నాయి. మా గ్రామంలో పోళ్లు వేశారు కాని కరెంట్ లైన్ వేయలేదు. అధికారులు వచ్చి హామీలు ఇస్తున్నారు కాని అమలు చేయడం లేదు. సింగిల్‌ఫేస్ వల్ల ఎప్పుడు కరెంట్ ఉంటుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాం. ఇప్పటికైనా విద్యుత్‌లైన్ ఏర్పాటు చేసి కరెంట్ కష్టాలు తీర్చాలి.

– మల్లక్క, కుర్మగూడ



మన బెల్లంపల్లి

సాక్షి మంచిర్యాల
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

వెండితెర



నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00



నాగారంలో చేల మీదుగా ప్రవహిస్తున్న వరద నీరు



నాగారం, లింగాల గ్రామాల మధ్యన ఉన్న తాండొర్రె వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరద

నాగారంలో భారీ వర్షం..

వేమనపల్లి: మండలంలోని నాగారం, లక్ష్మీపురం, జిల్లెడ, లింగాల గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. గంటసేపు కురిసిన కుండపోత వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. నాగారం, లింగాల గ్రామాల మధ్యనున్న తాండొర్రె వంతెన పై నుంచి వరద ప్రవహించింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే లింగాల మత్తడి ఒర్రె, అలుగొర్రెలు వరద నీటితో ఉవ్వెత్తున ప్రవహించాయి. వరద నీటితో పలు చోట్ల పత్తి, వరి పైరు మునిగింది.

Zone Guide

నేడు సీనియర్ సిటీజన్ల సమావేశం

బెల్లంపల్లి: పట్టణంలో నేడు సీనియర్ సిటీజన్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఏఎంసీ ఏరియా నెం.2 గ్రౌండ్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటీజన్ల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఏజెన్సీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

కాసిపేట: మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ గిరిజనులు డిమాండ్ చేశారు. గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం కొండాపూర్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గిరిజనేతరులకు పహణీలు ఇవ్వకూడదని, ఇచ్చిన వాటిని వెంటనే రద్దుచేయాలని, ఏజెన్సీలో భూములు గిరిజనేతరులకు భూబదలాయింపు పట్టాలు చేయకూడదని డిమాండ్ చేశారు. మండలంలోని కోమటిచేను శివారు సర్వేనంబరు 102,139లలో ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని అటవీహక్కుల చట్టం ప్రకారం ఆదివాసులకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ముత్యంపల్లి శివారులోని సర్వేనం59లో అప్పట్లోనే ఎమ్మెల్యే 12 ఎకరాలు పంపిణీ చేసారని గుర్తు చేశారు. అయినా రెవెన్యూ అధికారులు ప్రస్తుతం సాగుచేయవద్దనడం శోచనీయమన్నారు. ఈ భూమిని ఇతరులకు అప్పగించే ప్రయత్నాలు మానుకోకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాయిసెంటర్ సర్‌మేడి మెస్రం మహదు, ఉపమేడి కోడప అనంతరావు, జనార్ధన్, జంగు, బాదు, వసంతరావు, నాగేశ్వరరావు, కనకరాజు, పార్వతి, తిరుపతి తదితరులున్నారు.

‘ఊసరవెల్లిలా మారుత్తున్న పార్టీలు, యూనియన్‌లు’

కాసిపేట: ప్రజాసమస్యలపై పోరాటం చేయాల్సిన రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఊసరవెల్లిలా రంగులు మారుస్తు కాలం గడుపుతున్నాయని జేఏసీ కన్వీనర్ శిలోజు మురళీ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెకె ఓసీ వద్దని పోరాటం చేస్తున్న ఎర్రగుంటపల్లి, దుబ్బగూడెం చుట్టుపక్కల గ్రామా ప్రజలు చేస్తున్న పోరాటాలకు, 834 రోజులుగా కొనసాగుతున్న దీక్షలకు అన్ని రాజకీయపార్టీలు, కార్మికసంఘాలు మద్దతు ప్రకటించారని తెలిపారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా భూములు, ఆస్తులు స్వాధీనం చేసుకోవద్దని, గ్రామసభలు లేకుండ ఓసీ పనులు చేపట్టొరాదని ప్రభుత్వం, యాజమాన్యాన్ని తప్పు పడుతు హైకోర్టు స్టే ఇచ్చినట్లు గుర్తుచేశారు. అయినా ప్రభుత్వం బలవంతంగా ఓసీ పనులు చేపడుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి తీసెందుకు ఈనెల 24న ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మోసపూరిత పార్టీలు, సంఘాలు హాజరుకావడం సిగ్గుచేటన్నారు. ఓసీ వ్యతిరేక పోరాటంలో కలిసి రాకపోతే ప్రజలే బుద్ధిచెబుతారని తెలిపారు. సమావేశంలో ఓసీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గాదేవెని బుచ్చయ్య, అచ్యుత్‌రావు, కంచర్ల రాజమల్లు, పోశం, రాజారాం తదితరులు ఉన్నారు.

సంచలనం సృష్టించిన శిశువు విక్రయం

- ఆర్‌ఎంపీ మధ్యవర్తిత్వంతో శిశువు విక్రయం.!
- అలాంటిదేమీ లేదన్న కుటుంబ సభ్యులు

కాసిపేట: మూడు రోజుల పసికందును విక్రయించారన్న సంఘటన కాసిపేట, మందమర్రిలో శనివారం సంచనలనం సృష్టించింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మందమర్రికి చెందిన ఓ మహిళ అదే గ్రామానికి ఓ వ్యక్తి చేతిలో మోసపోయింది. గర్భం దాల్చిన మహిళ మూడురోజుల క్రితం మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచింది. ఈ క్రమంలో ఓ ఆర్‌ఎంపీ మధ్యవర్తిత్వంతో కాసిపేటకు చెందిన వారికి విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. శిశు సంరక్షణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం పోలీసులు ఆర్‌ఎంపీని పట్టుకున్నారు. ఆర్‌ఎంపీని, మహిళ కుటుంబ సభ్యులను స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. కాగా బాబును ఎవరికీ విక్రయించలేదని, ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటే పరిచయం ఉన్న ఆర్‌ఎంపీ డబ్బులు అప్పుగా ఇచ్చి ఆదుకున్నాడని మహిళ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై కాసిపేట ఎస్సై సతీష్, శిశు సంరక్షణ శాఖ జిల్లా అధికారి ఆనంద్ మాట్లాడుతూ బాబును విక్రయించినట్లు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులను, ఆర్‌ఎంపీని విచారించినట్లు తెలిపారు. బాబు వారి వద్దనే ఉన్నాడని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.

కార్మికులను మరోసారి మోసగించిన జాతీయ సంఘాలు

తాండూర్: జాతీయ సంఘాలు 10వ వేజ్‌బోర్డులో గతం కంటే తక్కువ శాతానికి అంగీకరించి మరోసారి కార్మికులను మోసగించాయని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి దరావత్‌మంగీలాల్ ఆరోపించారు. బీపీఏ ఓసీ-2 గని ఆవరణలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలవెన్సుల్లో ఎలాంటి పెరుగదల లేకుండా ఒప్పందం చేసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం దారుణమన్నారు. ఈ ఒప్పందంలో గ్రాట్యూటీ పరిమితి రూ.20లక్షలకు పెంచాలని, ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీ పరిమితిని పెంచి లీవులతో సంబంధం లేకుండా ఇవ్వాలని, పీహెచ్‌డీ సెలవు దినాలను పెంచాలని, 3నెలల బోనస్ మస్టర్లతో సంబంధం లేకుండా చెల్లించేలా చూడాలన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు సంపత్‌రావు, వెంకటేశ్, నానయ్య, యాదగిరి ఉన్నారు.

1న సామూహిక సెలవు

- సీపీఎస్ రద్దు కోరుతూ..
- మహాధర్నా పోస్టర్లు విడుదల

తాండూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టాలని యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. పెన్షన్ విద్రోహ దినంగా పాటించి కలెక్టరేట్ ఎదుట చేపట్టబోయే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శనివారం మండల కేంద్రంలో పోస్టర్లు విడుదల చేశారు. సీపీఎస్ రద్దు చేసే వరకూ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, జిల్లా కమిటీ సభ్యురాలు మేరి సుజాత, మండల ఉపాధ్యక్షుడు రమేశ్, నాయకులు సుజాత, కుమార్, అరుణారాణి, శాంతలక్ష్మి పాల్గొన్నారు.

భీమిని: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్లను ఉపాధ్యాయ సంఘం నాయకుల ఇక్కడ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ మహాధర్నాకు కన్నెపల్లి మండలం నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు దాగం ప్రశాంత్, తుమ్మ వెంకటేశం, ఎం.శ్రీనివాస్, ఎం.రమేశ్, లలిత, విజయ్, రాజేశం, రామకృష్ణ, సతీశ్, కళావతి తదితరులు పాల్గొన్నారు.



భీమిని: పోస్టర్లు విడుదల చేస్తున్న టీచర్లు

‘మిషన్ భగీరథ’ పైప్‌లైన్ కాల్వలో పడి ఎద్దు మృతి

తాండూర్: మండలంలోని కొత్తపల్లి మేజర్ గ్రామపంచాయతీ బెజ్జాల గ్రామ శివారులో మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తవ్విన కాల్వలో పడి ఎద్దు మృతిచెందింది. బెజ్జాలకు చెందిన తొడసం చిత్రు అనే రైతు ఎద్దు శుక్రవారం మేతకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాలేదు. శనివారం చిత్రు శివారులో, అడవిలో వెతకగా కాల్వలో పడి మృతిచెందినట్లు గుర్తించాడు. ఎద్దు కాల్వ దాటుతుండగా జారిపడి మృతిచెందినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. పైపులు వేయడంలో నిర్లక్ష్యం వహించడంతోనే ఎద్దు మృతిచెందినట్లు ఆరోపించారు. ఎద్దు విలువ సుమారు రూ.40వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

ఇంటర్వ్యూ

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

అంశం : కస్తూరిబాలో విద్యాబోధన

కల్పన, కస్తూరిబా ప్రత్యేకాధికారి, భీమిని



భీమిని: బాలికల విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి కల్పన పేర్కొన్నారు. విద్యాలయంలో బోధన, విద్యార్థుల గూర్చి తీసుకుంటున్న జాగ్రత్తలపై ‘సాక్షి’ ఆమెను పలకరించింది.

సాక్షి: కస్తూరిబాలో బోధన ఎలా ఉంది.

ప్రత్యేకాధికారి: మండలంలోని కస్తూరిబా విద్యాలయంలో మొత్తం 190 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులపై శ్రద్ధ పెడుతున్నాం. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తయారు చేస్తున్నారు. ప్రస్తుతం టీఆర్సీ ప్రొగ్రాం కింద గణితం, తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులపై పూర్తి స్థాయిలో పట్టు సాధించేలా తరగతులు నిర్వహిస్తున్నాం. ఇందు కోసం తరగతుల వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అలాగే విద్యార్థినుల సామర్థ్యలను పరిశీలిస్తున్నాం.

సాక్షి: పదో తరగతి విద్యార్థుల కోసం ప్రణాళికలు.?

ప్రత్యేకాధికారి: పదో తరగతి విద్యార్థుల కోసం ఇప్పటి నుంచే దృష్టి సారించాం. ప్రతి రోజు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేశాం. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించి బోధిస్తున్నాం.

సాక్షి: ఇతర అంశాలపై శిక్షణ ఇస్తున్నారా.?

ప్రత్యేకాధికారి: చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాం. ప్రతి రోజు సమయం కేటాయించి క్రీడలు ఆడిస్తున్నాం.

Selfie with Vinayaka



‘మట్టి’ గణపతియే నమః

- సెల్ఫీ విత్ ఎకో గణేశ్..
- పెద్ద ఎత్తున మట్టి ప్రతిమల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పూజలు

ఆనాడు పసుపుతో పార్వతమ్మ చేతుల్లో ప్రాణం పోసుకున్న గణనాథుడు.. నేడు మట్టితో రూపుదిద్దుకున్నాడు. విఘ్నాలు తొలగించేందుకు ఇంటింటా కొలువుదీరాడు. పర్యావరణానికి హాని కలగొద్దని ఉమ్మడి జిల్లా ప్రజానీకం చేసిన ప్రయత్నం ఫలించింది. మట్టి ప్రతిమల్ని ప్రతిష్ఠించి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు. మట్టి ప్రతిమలతో ఫొటోలుదిగి ‘సాక్షి’కి పంపించారు. అందులో కొన్ని ఫొటోల సమాహారం ఈ వీకెండ్..


సర్థక్ జైన్, మంచిర్యాల


నాంవాడే బాలాజీ, ముఖ్ర(కె), ఇచ్చోడ


రాజేశ్వర్‌రావు, లక్సెట్టిపేట


అడిచర్ల చంద్రశేఖర్, బెల్లంపల్లి


మమత, నర్సింగరావు


పోశెట్టి, లక్ష్మణచాంద


సింధుజ, స్నేహ, హడ్గాన్, లోకేశ్వరం


జైన ఆనంద్, వెంకటాపూర్, కాసిపేట, మంచిర్యాల


రాజేందర్, సోన్, నిర్మల్


జక్కుల శ్రీకాంత్, న్యూ గోలం, నిర్మల్


అఖిల, ప్రసన్న, వెన్నెల, శ్రుతి, గ్రామం గోసంపల్లి, నిర్మల్ జిల్లా


కొత్త శ్రీనివాస్ గుప్తా, జన్నారం, మంచిర్యాల జిల్లా


పడమటింటి దేవేందర్, రవి,
ఎంఎం సూపర్‌మార్కెట్, మంచిర్యాల


ఖచ్చాల్ పున్నంచంద్, పాతబస్టాండ్ ఏరియా, చెన్నూర్


రామకృష్ణ, కుముటం, ముల్కల్ల


కుమారస్వామి, మంచిర్యాల


కానుగుల గంగాధర్, బుధవార్ పేట, నిర్మల్


విజయ్‌కుమార్, కుమారికుంట, ఉట్నూర్


జి. రాజశేఖర్, తాళ్లపేట


జాహ్నవి, కాగజ్‌నగర్


అంగ లోకేశ్‌బాబు, కుర్తన్నపేట, నిర్మల్


సద్దనపు స్నేహ, చెన్నూర్


రమాదేవి, నిర్మల్


స్నేహ, గ్రామం దహెగాం, సిర్పూర్


సద్విజ, నిర్మల్


ఆడె ప్రియాంక, లింగాపూర్, ఆసిఫాబాద్ | తేజ, నెన్నెల, మంచిర్యాల జిల్లా | అభినవ్, దిలావర్‌పూర్, నిర్మల్ జిల్లా | ఏదులపురం హారిక, జన్నారం, మంచిర్యాల జిల్లా | గిరిధర్, జన్నారం, మంచిర్యాల జిల్లా | బిల్ల తిరుపతయ్య, చెన్నూర్ | ప్రియానంద్, శాంతినగర్, ఆదిలాబాద్ | రామ్మోహన్‌రావు, తహసీల్దార్, కాగజ్‌నగర్ | రామటెంకి తిరుపతి, నస్పూర్, మంచిర్యాల | పి. నితిన్‌కుమార్, గ్రామం గంగాపూర్, రెబ్బెన | పుల్లురి రాజబాపు, రెబ్బెన, కన్నెపల్లి | శ్రేయన్, సీసీసీ, మంచిర్యాల | మహేందర్, ఎస్ బాలాజీ, నార్నూర్ | సాయిని సత్యనారాయణ, మంచిర్యాల | కొలిపాక శ్రీనివాస్, బెల్లంపల్లి | వరుణ్, మందమర్రి, మంచిర్యాల జిల్లా